నేటి కందం- నేటికి అందం

భాషాయోష వరించెను
శోషణ చయముల నెదిర్చు సుమనోహరమౌ
తోషిత భావముల నొసగు
భాషణ నిడినట్టి జార్జి వాషింగ్ టన్నున్ !!

(8-1-1790 జార్జ్ వాషింగ్టన్ మొదటి ప్రసంగం)

-రాధశ్రీ
సెల్:9494481210

నేటి నిజం

తెలుగు దినపత్రిక

చురక

ప్రభుత్వం కేసులు
ఫార్ములా ఈ రేసులో
నిలుస్తాయో లేదో మరి
న్యాయస్థాన త్రాసులో
అవినీతిలో మంత్రులతో
అధికారుల పాత్రలు
నమ్ముతారా లేమన్నా
నేడు నిజం మాత్రలు

-వేల్పుల నారాయణ
9440433475

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 8-1-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి :31 సంచిక:118 పేజీలు:6 వెల: రూ.1/-

ఫార్ములా-ఈ కేసులో సుప్రీంకోర్టుకు కేటీఆర్..

హైదరాబాద్, జనవరి 7:ఫార్ములా-ఈ కేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏసీబీ తనపై పెట్టిన కేసును కొట్టివేయాలంటూ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. హైకోర్టు తీర్పును కేటీఆర్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు రిజిస్ట్రీలో కేటీఆర్ తరపు న్యాయవాది మోహిత్‌రావు పిటిషన్ వేశారు. ఏసీబీ తనపై తప్పుడు కేసు పెట్టిందని.. దాన్ని క్వాష్ చేయాలంటూ కేటీఆర్ హైకోర్టును కోరగా.. ఇరు వర్గాల వాదనలు విన్న కోర్టు.. క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ మంగళవారం తీర్పును వెల్లడించింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉప సంహరించింది. ఈ క్రమంలో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కోర్టు తీర్పుపై ఇప్పటికే లీగల్ టీమ్‌తో చర్చలు జరిపారు. మరో వైపు ఫార్ములా-ఈ కార్ రేసు వ్యవహారంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టులో కేవియెట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనలు కూడా వినాలని పిటిషన్‌లో కోరింది.

టిబెట్-నేపాల్ సరిహద్దులో భారీ భూకంపం

-53 మంది మృతి ..మరో 38 మంది గాయపడినట్లు

న్యూ డిల్లీ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్) టిబెట్-నేపాల్ సరిహద్దులో భారీ భూకంపం సంభవించింది. భూ ప్రకంపనలతో దాదాపు 53 మంది చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో 38 మంది గాయపడినట్లు తెలిపారు.మంగళవారం ఉదయం చైనాలోని టిబెట్ ప్రాంతంలో రిక్టర్ స్కేలుపై 7.1 తీవ్రతతో భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఈ క్రమంలో చాలా మంది శిథిలాల క్రింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో కొంతమంది ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే సంఘట నాస్థలాలకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టి.. శిథిలాల క్రింద చిక్కుకుపోయిన వారిని రక్షించి.. చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.మంగళవారం ఉదయం 6.35 గంటల సమయంలో టిబెట్ రాజధాని లాసా నుండి 380 కిలోమీటర్ల దూరంలో 10 కిలోమీటర్ల (6 మైళ్లు) లోతులో భూకంపం కేంద్రం ఏర్పడిందని యుఎన్ జియోలాజికల్ సర్వే తెలిపింది. చైనాలో దీని తీవ్రత 6.8గా నమోదైందని పేర్కొంది.ఇక, బీహార్ రాజధాని పాట్నా సహా బీహార్‌లోని పలు జిల్లాల్లో మంగళవారం ఉదయం భూకంపం ప్రభావం పడింది. ఉదయం 6.38 గంటలకు భూమి కంపించడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పాట్నాతో పాటు సహార్సా, సీతామర్హి, మధుబని, అర్రాతో సహా పలు జిల్లాల్లో భూప్రకంపనలు సంభవించాయి.

హైదరాబాద్‌తో దీటుగా వరంగల్ అభివృద్ధి - మంత్రి పొంగులేటి

హైదరాబాద్, జనవరి 7: హైదరాబాద్‌కు సమానంగా వరంగల్ అభివృద్ధి చేయాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ , సమాచార శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వరంగల్ ప్రాముఖ్యతను సీఎం రేవంత్ రెడ్డి గుర్తించారన్నారు.

హైదరాబాద్ స్థాయిలో వరంగల్..

హైదరాబాద్ స్థాయిలో వరంగల్‌ను తీర్చిదిద్దడంలో భాగంగా మొదటి సంవత్సరం పూర్తి కాకముందే సీఎం రేవంత్ రెడ్డి రెండు పర్యాయాలు వరంగల్ పట్టణానికి వచ్చారని పొంగులేటి గుర్తుచేశారు. మొదటిసారి పర్యటన సందర్భంగా చేయాల్సిన అభివృద్ధిపై స్థానిక ప్రజాప్రతినిధులతో చర్చించి అభిప్రాయాలను తీసుకున్నారన్నారు. ఎయిర్ పోర్ట్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఇన్నర్, అవుటర్ రింగ్ రోడ్, కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్‌లను అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా నాకు బాధ్యతలు అప్పగించారని తెలిపారు. రెండో పర్యాయం వచ్చినప్పుడు అనేక అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారని, రూ. ఆరు వేల కోట్ల నిధులను మంజూరు చేశారని గుర్తు చేశారు. 2041 మాస్టర్ ప్లాన్ మంజూరు చేయడం జరిగిందని, భద్రకాళి చెరువు పూడికతీత, వివిధ అభివృద్ధి, మౌలిక వసతులు కల్పన టెండర్లు పిలిచామని పొంగులేటి పేర్కొన్నారు.

నెలాఖరులో ఇందిరమ్మ!

ఈ సంవత్సరం తెలంగాణ వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్ల చొప్పున మంజూరు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రానున్న నాలుగు సంవత్సరాల్లో అర్హులందరికీ గృహాలను నిర్మించే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారిలో అత్యంత నిరుపేదలను పారదర్శకంగా గుర్తించి, వారికి జనవరి 31లోగా మంజూరు చేస్తామని వెల్లడించారు. ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసాతో పాటు రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 3 పథకాలను అమలు చేస్తామని తెలిపారు.

యాప్‌లో 65 లక్షల మంది వివరాలు..

రాజకీయాలకతీతంగా అందరికీ ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు. గత ప్రభుత్వం అపరిష్కృతంగా వదిలేసిన 1.5 లక్షల ఇళ్లను పూర్తి చేసి అర్హులకు అందిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్లకు 80 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, ఇప్పటికే 65లక్షల మంది వివరాలను యాప్‌లో నమోదు చేశామని వెల్లడించారు. టీజీఎన్ ఆర్టీసీని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. సంక్రాంతిలోపు రెండో విడతలో మరిన్ని ఎల్రక్ట్రికల్ బస్సులను ప్రారంభించబోతున్నామని తెలిపారు.

చిన్నారుల్లో చైనా వైరస్ ..బాధితులంతా పసిబిడ్డలే

-దేశంలో హెచ్ఎంపీవీ కలకలం
-కర్నాటక, మహారాష్ట్ర, తమినాడు, గుజరాత్‌లో వైరస్
-7కు పెరిగిన పాజిటివ్ కేసులు
--త్వరగానే కోలుకుంటున్నారన్న డాక్టర్లు
-ట్రావెల్ హిస్టరీ లేకున్నా వైరస్ అటాక్
-ఆందోళన వద్దంటున్న కేంద్ర మంత్రి నడ్డా

న్యూఢిల్లీ, జనవరి 7:చైనాలో కలకలం సృష్టిస్తున్న హ్యూమన్ మెటా న్యుమో వైరస్ భారత్‌లో విస్తరిస్తోంది. సోమవారం ఏకంగా 7 కేసులు నమోదయ్యాయి. వీటిలో గుజరాత్‌లో , కర్నాటక, నాగ్‌పుర్, తమిళనాడుల్లో రెండేసి హెచ్ఎంపీవీ కేసులు రికార్డ్ అయ్యాయి. పైగా ఈ వైరస్ బారిన పడిన వారంతా నెలల బిడ్డలే కావడం గమనార్హం. అయితే.. దీనిపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇది పాత వైరస్ మాత్రమేనని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది.

డోంట్ వర్రీ .. కోలుకుంటున్నారు..

బెంగళూరులో ఇద్దరు చిన్నారులు (ఒక ఆడ, ఒక మగ బిడ్డ) శ్వాసకోశ సంబంధిత సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. వైద్య పరీక్షల్లో వారికి హెచ్ఎంపీవీ వైరస్ సోకినట్లు డాక్టర్లు గుర్తించారు. తర్వాత ట్రీట్‌మెంట్ ఇవ్వగా మూడు నెలల చిన్నారి కోలుకుని, ఇప్పటికే ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యింది. కాగా, మరో చిన్నారి త్వరగా కోలుకుంటున్నట్లు హాస్పిటల్ వర్గాలు తెలిపాయి. భారత్‌లోని తొలి హెచ్ఎంపీవీ కేసులు ఇవేనని భారతీయ వైద్య పరిశోధన మండలి (ఐసీఎంఆర్) పేర్కొంది.

ట్రావెల్ హిస్టరీ లేకున్నా..

బెంగళూరులో మరో ఇద్దరు శిశువులకు ఈ వైరస్ సోకినట్లు డాక్టర్లు గుర్తించారు. ఆ చిన్నారులు జ్వరం, జలుబు, దగ్గుతో బాధపడుతున్నారు. అలాగే రాజస్థాన్‌కు చెందిన 2 నెలల శిశువు కూడా వైరస్ బారినపడింది. వీరందరికీ ప్రస్తుతం చికిత్స అందిస్తున్నారు. వీరి ఆరోగ్యం నిలకడగానే ఉందని డాక్టర్లు తెలిపారు. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే, ఈ శిశువులు తల్లిదండ్రులు ఎవ్వరికీ విదేశీ ప్రయాణాలు చేసిన నేపథ్యం లేదు. మరి ఈ వైరస్ ఎలా భారత్‌లోకి వచ్చిందో తెలియాల్సి ఉందని వైద్య నిపుణులు అంటున్నారు.

భయపడాల్సిన పనిలేదు..

దేశంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా స్పందించారు. ఈ వైరస్ కొత్తదేమీ కాదన్నారు. దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు ఆరోగ్యశాఖతో పాటు ఐసీఎంఆర్, ఎన్‌సీడీసీ నిశితంగా గమనిస్తున్నాయని తెలిపారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని ఓ వీడియో విడుదల చేశారు.

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు మోగిన నగారా.. ఫిబ్రవరి 5న ఒకే విడతలో పోలింగ్

న్యూఢిల్లీ, జనవరి 7:ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి 23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుం డటంతో ఆలోపే నూతన ప్రజాప్రతి నిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటిం చింది.

ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించ నున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు.

ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు.

ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు. ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

సింగరేణి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి 7:సింగరేణి సంస్థ గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతిని ప్రతిబింబించేలా రూపొందించిన కొత్త క్యాలెండర్ను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. ఈ క్యాలెండర్ సంస్థ విశిష్టతను మాత్రమే కాకుండా, ఉద్యోగుల శ్రేయస్సు కోసం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అందరితో పంచుకోవాలనే లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రజా భవన్లో నేటి ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, సింగరేణి సంస్థను అన్ని రంగాల్లోకి విస్తరించేందుకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు, సంస్థ ఆధ్వర్యంలో అనేక వినూత్న కార్యాచరణలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. కేవలం బొగ్గు ఉత్పత్తుల వరకు మాత్రమే పరిమితం కాకుండా సోలార్, పంప్డ్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ విద్యుత్ రంగం, క్రిటికల్ మినరల్స్ మైనింగ్ తదితర రంగాల్లోకి విస్తరించేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని, సంక్షేమాన్ని, గత ఏడాదిగా జరిగిన అభివృద్ధి కార్యక్రమాలతో క్యాలెండర్ను రూపొందించినట్లు సీఎండీ ఎన్.బలరామ్ డిప్యూటీ సీఎంకు వివరించారు. 42 వేల మంది సింగరేణి ఉద్యోగులందరికీ ఈ క్యాలెండర్ను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సింగరేణి జీఎం కో ఆర్డినేషన్, చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ ఎస్టి.ఎం.సుభానీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే నా చివరి ప్రెస్ కాన్ఫరెన్స్ : రాజీవ్ కుమార్

హైదరాబాద్, జనవరి 7: కేంద్ర ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ఢిల్లీ ఎన్నికల షెడ్యూల్‌ను మంగళవారం ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఈసీగా ఇదే నా చివరి ఎన్నికల మీడియా సమావేశమని వ్యాఖ్యానించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా త్వరలోనే పదవీకాలం ముగియబోతుందని పేర్కొన్నారు. రాజీవ్ కుమార్ ఈ ఏడాది ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయనున్నారు. విలేకరుల సమావేశంలో ఈవీఎంలతో పాటు అదనపు ఓట్ల వరకు ఎన్నికల కమిషన్‌పై వచ్చిన ఆరోపణలపై ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు.

రాజీవ్ కుమార్ 15 మే 2024న రాజీవ్ కుమార్ 25వ ప్రధాన ఎన్నికల కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. సెప్టెంబర్ 1 సెప్టెంబర్ 2020 నుంచి ఎన్నికల కమిషన్‌గా ఎన్నికల సంఘంతో అనుబంధం ఉంది. ఆయన ఎన్నికల కమిషనర్‌గా ఉన్న సమయంలో 2020లో బీహార్ రాష్ట్ర అసెంబ్లీలకు ఎన్నికలు జరిగాయి. అసోం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఎన్నికలు జరిగాయి. కోవిడ్ సమయంలోనూ ఉత్తరప్రదేశ్ సహా మహారాష్ట్ర, హర్యానా, జార్ఖండ్‌తో సహా పలు రాష్ట్రాల్లో ఎన్నికలు నిర్వహించారు. అలాగే, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలతో పాటు లోక్‌సభ, పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను రాజీవ్ కుమార్ హయాంలోనే జరిగాయి.

రాజీవ్ కుమార్ ఎవరు..

రాజీవ్ కుమార్ 1960 ఫిబ్రవరి 19న జన్మించారు. ఆయన 1984 బ్యాచ్ ఐఏఎస్ అధికారి. దాదాపు 36 సవత్సరాల పాటు వివిధ హోదాల్లో పని చేశారు. కేంద్రంలోని అనేక మంత్రిత్వశాఖలతో పాటు బిహార్, జార్ఖండ్ కేడర్‌లోనూ చాలాకాలం పాటు సేవలందించారు. సామాజిక, పర్యావరణ-అటవీ, మానవ వనరులు, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల్లోనూ సేవలందించారు. ఆయన ఫిబ్రవరి 2020లో కేంద్ర ఆర్థిక కార్యదర్శిగా పదవీ విరమణ చేశారు. రాజీవ్ కుమార్ సెప్టెంబర్ 1, 2020న ఎన్నికల కమిషన్‌లో కమిషనర్‌గా నియామకమయ్యారు. నిబంధనల ప్రకారం, ఎన్నికల కమిషనర్ పదవీకాలం ఆరు సంవత్సరాలు లేదంటే.. 65 సంవత్సరాల వయస్సు వరకు ఉంటుంది. రాజీవ్ కుమార్ ఫిబ్రవరి 1960లో జన్మించినందున, ఆయన పదవీకాలం ఏడాది ఫిబ్రవరితో పదవీకాలం ముగియనున్నది.

ఎగ్జామ్ లేకుండానే పోలీస్ ఉద్యోగం.. నోటిఫికేషన్ విడుదల..

హైదరాబాద్ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);నిరుద్యోగులకు శుభవార్త.ఉద్యోగానికి సెలక్ట్ అయ్యేందుకు కోసం కోచింగ్‌ల చుట్టూ తిరగక్కర్లేదు. ఎగ్జామ్ కోసం ఏళ్ల తరబడి ప్రిపేర్ అవ్వాల్సిన అవసరం లేకుండా పోలీస్ ఉద్యోగం అందుకునే అవకాశం. తాజాగా తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన నోటిఫికేషన్ ద్వారా ఎగ్జామ్ లేకుండానే పోలీస్ ఉద్యోగం పొందవచ్చు. హైదరాబాద్ సిటీ పోలీస్‌లో ప్రత్యేక పోలీసు అధికారులుగా విధులు నిర్వర్తించే అవకాశం అందుకోవచ్చు. పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నియామాకాలు జరిగే ఈ ఉద్యోగం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తూ తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. నెలకు రూ.24 వేల వేతనంతో కూడిన పోలీసు ఉద్యోగాలకు ఆసక్తిగల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో అభ్యర్థుల అర్హత, వయస్సు, గడువు తేదీ, కావాలిసిన పత్రాలు, వేతన వివరాలు ఇలా ఉన్నాయి.లంగాణ రాష్ట్రంలోని మాజీ సైనికులు, మాజీ పారామిలిటరీ బలగాలు, రిటైర్డ్ పోలీసు సిబ్బంది నుంచి మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయి. ఆసక్తిగల అభ్యర్థులు ఈ కింది అర్హత కలిగి ఉండాలి.

1. మాజీ సైనికుడు లేదా మాజీ పారామిలిటరీ తెలంగాణ రాష్ట్రానికి చెందినవారికే ప్రాధాన్యత.

2. రిటైర్డ్ పోలీసు తెలంగాణలోనే నివసిస్తున్నట్లు రుజువులు చూపించాలి. (ఆధార్ కార్డు, ఓటరు ఐడీ, డ్రైవింగ్ లైసెన్స్)

3. మాజీ సైనికుల వయస్సు 01-01-2025 నాటికి 58 సంవత్సరాల కంటే తక్కువ ఉండాలి. మాజీ పారామిలిటరీ, రిటైర్డ్ పోలీసు సిబ్బందిగా రెండేళ్ల లోపు సర్వీస్‌తో పదవీ విరమణ చేసి ఉండాలి. గరిష్ఠ వయోపరిమితి 61 సంవత్సరాలు.

5. నెలకు గౌరవ వేతనం రూ.24000/- మరియు సెలవు అర్హత లేదు. వేతనం చెల్లింపు లేకుండా అవసరమైతే సెలవులు మంజూరు.

కింది పత్రాలు ఒరిజినల్ మరియు జిరాక్స్ కాపీ కలిగి ఉండాలి:

1. ఎక్స్ సర్వీస్‌మెన్ డిశ్చార్జి బుక్ లేదా సి.ఏ.పి.పి. డిశ్చార్జ్ సర్టిఫికేట్ మరియు ఆర్.పి.పి. రిటైర్మెంట్ ఆర్డర్.

2. ఆధార్ కార్డు మరియు పాన్‌కార్డు

3. టెక్నికల్ గ్రేడ్ ప్రొఫిషియన్సీ సర్టిఫికేట్ కలిగిన మాజీ సైనికుడు లేదా మాజీ పారామిలిటరీ.

4. డ్రైవర్ అభ్యర్థులకు మాత్రమే చెల్లుబాటయ్యే డ్రైవింగ్ లైసెన్స్

5. 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోలు

ఆసక్తిగల అభ్యర్థులందరూ రాజూనీబ ఆఫీస్, అంఖీ హెడ్‌క్వార్టర్స్ పెట్లబుర్జ్ హైదరాబాద్‌ని సందర్శించి దరఖాస్తు సమర్పించాలి. ఫోన్ కాల్స్ అంగీకరించబడవు.

గమనిక: దరఖాస్తుల సమర్పణకు చివరితేదీ: 25-01-2025 సాయంత్రం 5గం.లకు మూసివేయబడును.

వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ నిర్మాణం

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జనవరి 7: ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య, విద్యా రంగంలో మోడల్‌గా నిర్మాణం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. 500 ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్‌ను ఏకో పార్క్‌లా అభివృద్ధి చేస్తామని అన్నారు.

చారిత్రక వారసత్వానికి ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లాపై రోప్ వే ఏర్పాటు చేస్తామన్నారు. లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన ఉందని చెప్పారు. మున్నేరు వరద గండం లేకుండా రూ.700 కోట్లతో మున్నేరుకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం చేస్తామని తెలిపారు. రూ.220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం చేపట్టామన్నారు. రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్‌పై లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ తన పదవి కాలంలోనే పూర్తి చేయాలనేది తన కోరిక అని ఉద్ఘాటించారు. ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టామని అన్నారు. ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్‌గా మారుతుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం నగరం చుట్టూ నేషనల్ హైవేలతో రింగ్ రోడ్ నిర్మాణానికి వెసులుబాటు కల్పిస్తామని అన్నారు.

హైదరాబాద్ ఓ.ఆర్.ఆర్ మాదిరిగా ఖమ్మానికి రింగ్ రోడ్ నిర్మాణం చేపడుతున్నట్లు ప్రకటించారు. ట్రాఫిక్ ఫ్రీ నగరంగా ఖమ్మం మారుతుందని అన్నారు. తన చిరకాల కోరిక గోదావరి జలాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా సస్యశ్యామలం చేయడమని ఉద్ఘాటించారు. వచ్చే ఆగస్ట్ 15వ తేదీ నాటికి యాతాల కుంట టన్నెల్ ద్వారా సత్తుపల్లి, అశ్వారావుపేటకు సాగునీరు అందిస్తామని తెలిపారు. జూలూరుపాడు టన్నెల్ పూర్తయితే పాలేరు వరకు గోదావరి నీళ్లు వస్తాయని తెలిపారు.

సీతమ్మ సాగర్ పూర్తయితే పోలవరం టూ సీతమ్మ సాగర్ అక్కడ నుంచి సమ్మక్క సాగర్ ఆ తర్వాత మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజ్ వరకు నౌకాయానం ప్రతిపాదన ఉందని అన్నారు.

దక్షిణ అయోధ్యగా భాసిల్లుతున్న భద్రాద్రికి రైల్వేలైన్ ఏర్పాటుతో భక్తులకు, పర్యాటకులకు ఎంతో సౌకర్యం ఉంటుందని తెలిపారు. కొత్తగూడెంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్ట్ కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగూడెంలో ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ఏర్పాటుపై నిపుణులు నివేదిక తయారు చేస్తున్నారని చెప్పారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో ప్రజాదీవెనలతో తనకు సేవ చేసే భాగ్యం దక్కిందని అన్నారు. తెలంగాణ రైతాంగానికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీ భవన్ పునాదులు కూడా మిగలవు : బండి సంజయ్

హైదరాబాద్, జనవరి 7: బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ మూకలు దాడి చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..10 మంది కార్యకర్తలొచ్చి దాడులు చేస్తుంటే బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. బీజేపీ కార్యకర్తలు తలుచుకుంటే గాంధీభవన్ సహా కాంగ్రెస్ కార్యాలయాల పునాదులు కూడా మిగలవని హెచ్చరించారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అధికార పార్టీ కార్యకర్తలు రాళ్లతో దాడులు చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు.

రాళ్ల దాడులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించాలనుకుంటోందా? పిల్లలు, వృద్ధులకు రాళ్ల తగిలితే పరి

మరో వైరస్ విపత్తుకు దారులు తెరుచుకుంటున్నాయా !

గత ఐదేళ్లుగా కరోనా మహమ్మారి మిగిల్చిన గాయాలను ప్రపంచ మానవాళి మరువక ముందే చైనాలో మరో వైరస్ విస్తరిస్తూ అంటువ్యాధిగా పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు, బలహీన రోగనిరోధకశక్తిగల వర్గాలపై తన ప్రభావాన్ని చూపుతూ మరో ప్రజారోగ్య విపత్తుగా మారవచ్చని వార్తలు గుప్పుమంటున్న వేళ ఆ వైరస్ ప్రభావాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను తెలుసుకోవడం మనకు తప్పనిసరి అవుతున్నది. వైరస్‌ల పుట్టిల్లుగా మారిన చైనాలో కరోనా బయటపడి ప్రపంచ మానవాళిని కుదిపేస్తూ, లక్షల ప్రాణాలను పొట్టన పెట్టుకుంటూ, కోట్ల మందిని ఆసుపత్రుల పాలు చేసింది. అదే తరహాలో నేడు మరో వైరస్ "హుమన్ మెటా న్యూమో వైరస్, హెచ్ఎంపివి"ను చైనా ప్రపంచానికి బహుమతిగా ఇవ్వనుందన్న వార్తలు ప్రపంచ మానవాళిని భయం పెడుతున్న వేళ నేడు భారత్‌లో కూడా కొన్ని రేసులు బయట పడడం కొంత కలవర పెడుతున్నది. భారత కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వర్గాలు హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి, ప్రభావాలను నిశితంగా పరిశీలిస్తూ దేశ ప్రజల్లో ధైర్యాన్ని నింపే ప్రయత్నాలు చేస్తున్న వేళ దాని వ్యాప్తి, వ్యాధి లక్షణాలు, నివారణ పద్ధతులు తెలుసుకోవలసిన అగత్యం ఏర్పడింది.

హెఎంపివి రోగ లక్షణాలు:

హెచ్ఎంపివి అంటువ్యాధి ప్రభావంతో 14 ఏండ్ల లోపు, ముఖ్యంగా 5 ఏండ్ల లోపు పిల్లల్లో తీవ్రమైన శ్వాస సంబంధ సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు గమనించారు. ఈ వైరస్ సోకిన వ్యక్తుల్లో దగ్గు, జ్వరం, నాసల్ కంజెషన్(ముక్కు దిబ్బడా), శ్వాస తేలికగా ఆడకపోవడం, గొంతు నొప్పి, ఇతర శ్వాస ఇబ్బందులు, బ్రాంకైటిస్, న్యుమోనియా లాంటి అనారోగ్య లక్షణాలు బయట పడుతున్నట్లు గమనించారు. తొలి సారి రెండు దశాబ్దాల క్రితం 2001లో నెథర్‌ల్యాండ్స్‌లో కనుగొన్న ఈ వైరస్ కేసులు 2011-12లో అమెరికా, కెనడా, యూరోప్ దేశాల్లో కూడా నమోదు అయినట్లు తెలుస్తున్నది. "న్యూమోవిరిడే" కుటుంబానికి చెందిన "సింగిల్-స్ట్రాండెడ్ (ఏక చిక్కుకుపోయిన) ఆర్ఎన్ఏ (రైబో న్యూక్లిక్ ఆసిడ్)" శ్వాస సంబంధ వైరస్ ఒక ఏడాది లోపు వయస్సు కలిగిన చిన్నారుల్లో కూడా గమనించడం జరిగింది. ఈ వైరస్ వ్యాప్తి గురించి వెంటనే భయపడవలసిన అవసరం లేదని వైద్య వర్గాలు భరోసా ఇస్తున్నప్పటికీ కరోనా మహమ్మారి చేదు అనుభవం మానవాళిని భయకంపితులను చేస్తున్నది. హెచ్ఎంపివి వైరస్ చికిత్సకు ప్రత్యేకమైన "ఆంటీ-వైరల్ డ్రగ్స్ లేదా టీకా మందు" నేడు అందుబాటులో లేవని, అన్ని వయస్సుల వారికి ఈ వైరస్ సోకే అవకాశం ఉందని తెలుపుతున్నారు. ఫ్లూ-లాంటి అనారోగ్య సమస్యలు బయట పడుతున్న ఈ వేళల్లో ఈ వైరస్ సోకిన 3 నుంచి 6 రోజుల్లో తన ప్రభావాన్ని చూపవచ్చని వివరిస్తున్నారు.

హెచ్ఎంపివి సులభంగా సోకే వైరస్ అంటువ్యాధి:

హెచ్ఎంపివి వైరస్ ఒకరి నుంచి మరొకరికి సులభంగా వ్యాప్తి చెందుతున్నట్లు గమనించారు. హెచ్ఎంపివి సోకిన వ్యక్తులు దగ్గడం, తుమ్మడం ద్వారా తుంపర్ల రూపంలో మరొకరికి సోకుతుంది. వైరస్ సోకిన వ్యక్తి నుంచి బయట పడే ద్రవాలను లేదా వ్యక్తులను ఇతరులు తాకడం. పీల్చడం, కరచాలనం చేయడం, ఆ ద్రవాలు పడిన ప్రదేశాలను ఇతరులు తాకడం, వారి ముక్కు/నోరు/నేత్రాలను తాకడం మొదలైన కారణాలతో హెచ్ఎంపివి ఇతరులకు సోకుతుంది. ఈ విషయాలను గమనిస్తూ కరోనా కాలంలో పాటించిన నియమనిబంధనలను (భౌతిక దూరాలు పాటించడం, క్వారంటైన్, మాస్కులు, సానిటైజర్లు) కూడా ఇప్పుడు పాటించవలసి వస్తుందని వైద్యులు సూచిస్తున్నారు. శీతల వాతావరణంలో సులభంగా వ్యాప్తి చెందగల హెచ్ఎంపివి వైరస్ వ్యాప్తి భారత్ లాంటి ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే దేశాల్లో కొంత నెమ్మదిగా విస్తరించవచ్చని అంటున్న విషయాలు మనకు కొంత ఊరటను కలిగిస్తున్నాయి. ఇప్పటికీ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎలాంటి హెచ్చరికలు చేయలేదని, అంత భయపడవలసిన ప్రమాదం ఏదీ లేదని వైద్య ఆరోగ్య వర్గాలు ధైర్యాన్ని అందిస్తున్నారు. అయినప్పటికీ "వ్యాధి చికిత్స కన్న వ్యాధి నివారణ మిన్న" అనే నినాదాన్ని గుర్తుంచుకొని మన జాగ్రత్తల్లో మనం ఉందాం, మన ఇంట్లోని పిల్లలు, వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల విషయంలో జాగ్రత్తగా ఉందాం. చేతులు కాలక ముందే ఆకులు సిద్ధం చేసుకుందాం, ప్రమాదం విరుచుకుపడక ముందే జాగ్రత్తలు తీసుకుందాం.

- డా॥బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

కార్యకర్తల సారథ్యంలోనే విజన్ 2029 సాధిస్తాం-చంద్రబాబు

అమరావతి, జనవరి 7: జన నాయకుడు కార్యక్రమానికి ఒక ప్రత్యేకత ఉంది. ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు రికార్డ్ చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కుప్పం వర్యటనలో భాగంగా నీ ఏం చంద్రబాబు నాయుడు తెదేపా కార్యాలయంలో జన నాయకుడు కార్యక్రమాన్ని ప్రారంభించి విలేకరుల సమావేశం లో మాట్లాడారు.

ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కార్యకర్తలు చాలా కష్టపడ్డారు. ప్రజలకు చాలా హామీలిచ్చి ఓట్లు వేపించారు. కార్యకర్తల కష్టాన్ని వృధా కానివ్వనని ఆయన గట్టిగా హామీ ఇచ్చారు. తెదేపా పార్టీ కోసం పనిచేసిన వారు బయపడకండి.. మీ భవిషత్తు పై భరోసా నాది అని చంద్రబాబు అన్నారు. నేడు టీడీపీ అధికారంలోకి వచ్చిందంటే కచ్చితం గా కార్యకర్తల త్యాగమే, వారి త్యాగా లను వృధా కానివ్వమని మరోసారి చెప్పారు. నాకు అన్నిటికన్నా కార్యకర్తలే ముఖ్యమని సీఎం చంద్రబాబు అన్నారు. వారి ద్వారా వచ్చిన వినతు లు నేరుగా తనకు తెలిసేలా జన నాయకుడు కార్యక్రమం రూపొందించామని, వాట్సాప్ ద్వారా కూడా ఫిర్యాదు చూసేలా చూస్తు న్నామని తెలిపారు. ప్రతి ఒక్క ఫిర్యా దుకు తప్పకుండా పరిస్కారం చూపి స్తాం. పార్టికి సంబంధిత సమస్యలు, ప్రభుత్వ సంబంధిత సమస్యలు సమానంగా పరిష్కరిస్తామన్నారు.

చాలా వరకు కొంతమంది ఇచ్చిన ఫిర్యాదులే ఇస్తున్నారని కొంచెం సమయం ఇవ్వాలి, తప్పకుండా అన్ని సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని చంద్రబాబు అధికారులను హెచ్చరించారు. చాలా వరకు ప్రభుత్వ పరిధిలో ఉన్న సమస్యలు అప్పటికప్పుడే పరిష్కరించేందుకు అన్ని విధాలా పార్టీ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి తానే స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని చెప్పారు. నా సొంత నియోజకవర్గం పర్యటనకు వచ్చినపుడు తనకు సమస్య అని ఫిర్యాదు అందకుండా చేయాలనే విధంగా ఈ జన నాయకుడు ద్వారా చేయాలన్నదే నా లక్ష్యమని అన్నారు. రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి. గత ప్రభుత్వం చేసిన వ్యవస్థ విధ్వంసం నుండి బయట పడేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నామన్నారు.

ప్రతి ఒక్క నాయకుడు, ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రజల్లోనే ఉండి ప్రజా సమస్యలు తీర్చేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రెవెన్యూ వ్యవస్థ అత్యంత అధ్వాన్నంగా తయారయి య్యాంధన్నారు. సమస్యలపై అధ్యయనం చేసి పరిస్కారం చూపే విధంగా చూస్తున్నామన్నారు. మీడియాపై రాజకీయ కక్ష సాధింపుతో పెట్టిన కేసులను సమీక్షించి వారిపై పెట్టిన కేసులు మాఫీ చేసేందుకు ప్రత్యేక జీఓ తెస్తామన్నారు. గత పాలనలో ప్రతిఒక్కరూ బాధితులే.. పార్టీలతో సంబంధం లేకుండా సామాన్య వ్యక్తులు, అధికారులు, మీడియాపై కూడా అనేక కేసులు నమోదు చేసారు. ఆ కేసులపై క్షుణంగా పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబు తెలిపారు.

జర్నలిస్ట్ ముఖేష్‌ను హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి

-టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ,చిర్రా రవి

- టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్)ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ఖమ్మం, జనవరి 7 (నేటినిజం ప్రతినిధి) :జాతీయ మీడియా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను

పాశవికంగా హత్యచేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవిలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) రాష్ట్ర నాయకత్వం పిలుపులో భాగంగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ హత్యను నిరసిస్తూ మంగళవారం ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ నుంచి మయూరి సెంటర్ మీదుగా జిల్లా పరిషత్ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహనాలతో జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ నిర్వహించారు.

అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ ను హత్య చేసిన నిందితులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని జర్నలిస్టులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడుతూ... 120 కోట్ల రూపాయల రోడ్డు కాంట్రాక్ట్ పనిలో జరుగుతున్న అవినీతిని వార్త రూపంలో బయటపెట్టినందుకు జర్నలిస్టు ముఖేష్ చంద్రకర్ ను అత్యంత పాశవికంగా హత్య చేసి సెప్టిక్ ట్యాంక్ లో డెడ్ బాడీని దాచి పెట్టడం బాధాకరం అన్నారు.

వృత్తి పరంగా వాస్తవాలను ప్రజలకు తెలియజేస్తూ అవినీతిని బయటపెట్టె జర్నలిస్టులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భద్రత కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందాయని విమర్శించారు.

జర్నలిస్ట్ ముఖేష్ చంద్రకర్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టమైన చట్టాలు తీసుకురావాలని ఆయా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదినారాయణ డిమాండ్ చేశారు.

ఈ నిరసన కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.టి.వి ఉదయ్, మందుల ఉపేందర్, టీఎస్ చక్రవర్తి, వీడియో జర్నలిస్టు అధ్యక్షులు నాగరాజు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జానీపాషా, శ్రీధర్ శర్మ, నగర కార్యదర్శి

అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గుద్దేటి రమేష్ బాబు, కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షుడు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, టెంజూ నగర కార్యదర్శి కరీష అశోక్, సాయి, శ్రీనివాస్, బండి కుమార్, నగేష్, వెంకటేశ్వరరెడ్డి, మోహన్, వెంకటేశ్వర్లు, బాబు, రాజేంద్రప్రసాద్, కృష్ణారావు, మక్కా రవీందర్, మీడియా ఇంచార్జ్ తిరుపతిరావు తదితరులున్నారు.

ఇండస్‌ఫుడ్ 2025 8వ ఎడిషన్‌ను ప్రారంభించనున్న కేంద్ర ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి

న్యూఢిల్లీ, జనవరి 7:శ్రీ చిరాగ్ పాశ్వాన్, కేంద్ర ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమల మంత్రి శ్రీ చిరాగ్ పాశ్వాన్, ఇండస్‌ఫుడ్ 2025 యొక్క 8వ ఎడిషన్‌ను ఇండియా ఎక్స్‌పో జిషన్ మార్ట్ లిమిటెడ్, గౌతమ్ బుద్ధ నగర్, గ్రేటర్ నోయిడాలో 8 జనవరి 2025న ప్రారంభిస్తారు. ఇండస్‌ఫుడ్ అనేది 8 జనవరి 2025న ఆసియా యొక్క ప్రీమియర్ వార్షిక ఎఫ్ అండ్ బి ట్రేడ్ ఎగ్జిబిషన్ ఆఫ్ ట్రేడ్ ఇండియా కౌన్సిల్ ద్వారా నిర్వహించబడుతుంది. భారత ప్రభుత్వ వాణిజ్య శాఖ మద్దతుతో 2025లో మరో మైలురాయిని గుర్తించేందుకు సిద్ధంగా ఉంది - ఇది ఇంటిగ్రేటెడ్ ఫార్మ్-టు-ఫోర్క్ ట్రేడ్ షోగా అరంగేట్రం చేసింది.

ఇండస్‌ఫుడ్ 2025 120,000 చ.మీ కంటే ఎక్కువ ఎగ్జిబిషన్ స్థలంతో 30 దేశాల నుండి 2,300 మంది ప్రదర్శనకారులకు ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సంచికలో. ఇంటిగ్రేటెడ్ ట్రేడ్ ఫెయిర్‌లో 7,500 మంది అంతర్జాతీయ కొనుగోలుదారులు మరియు 15,000 మంది భారతీయ కొనుగోలుదారులు/వాణిజ్య సందర్శకులు ఆతిథ్యం ఇస్తారు, వారు ప్రదర్శన సమయంలో హాజరవుతారని భావిస్తున్నారు.

జనవరి 8-10 మధ్య గ్రేటర్ నోయిడాలోని ఇండియా ఎక్స్‌పో మార్ట్‌లో జరిగే ఇండస్‌ఫుడ్ ఎఫ్ అండ్ బి ట్రేడ్ ఫెయిర్ యొక్క 8వ ఎడిషన్‌తో పాటు, టి పి సి ఐ ఇండస్‌ఫుడ్ మ్యానుఫ్యాక్చరింగ్ (ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ, ప్యాకేజింగ్ టెక్నాలజీ, పదార్థాలు మరియు హాస్పిటాలిటీ టెక్నాలజీని కవర్ చేయడం) మరియు ప్రారంభోత్సవాన్ని కూడా నిర్వహిస్తోంది. ఇండస్‌ఫుడ్ అగ్రిటెక్ ఎడిషన్ (వ్యవసాయ సాంకేతికత, మత్స్య సాంకేతికత, డెయిరీ ఉ ప్రదర్శనలు పౌల్ట్రీ ఫార్మింగ్ టెక్నాలజీ). తరువాతి రెండు ఈవెంట్‌లు జనవరి 9-11, 2025న న్యూ ఢిల్లీలోని యశోభూమి ద్వారకలో షెడ్యూల్ చేయబడ్డాయి.

ఇండస్‌ఫుడ్ 2025 యొక్క ఈవెంట్ ఫార్మాట్, ఈ మూడు ఏకకాలిక ట్రేడ్ ఫెయిర్‌లతో, ఫామ్-టు-ఫోర్క్ వాల్యూ చైన్‌లో అతుకులు లేని క్రాస్-డౌన్లైన్ సినర్జీలను పెంపొందించడానికి ఖచ్చితంగా రూపొందించబడింది. ఇది నెట్‌వర్కింగ్ కోసం అసమానమైన అవకాశాలను అందిస్తుంది, అర్థవంతమైన వ్యాపార విస్తరణను సులభతరం చేస్తుంది మరియు లక్ష్య జ్ఞాన-భాగస్వామ్య సెషన్‌ల ద్వారా అమూల్యమైన మార్కెట్ అంతర్దృష్టులను అందిస్తుంది. ఈ సమీకృత విధానం పాల్గొనేవారు వినూత్న పరిష్కారాలను కనుగొనగలరని, వ్యూహాత్మక భాగస్వామ్యాలను ఏర్పరచుకోవచ్చని మరియు అభివృద్ధి చెందుతున్న గ్లోబల్ F&B ల్యాండ్‌స్కేప్‌లో ముందుకు సాగవచ్చని నిర్ధారిస్తుంది.

2025 ఎడిషన్‌లో 35 మంది అంతర్జాతీయ చెఫ్‌లు మరియు 100 మంది భారతీయ డెలిగేట్‌లతో పాటు ఢిల్లీ NCR నుండి నిపుణులు పాల్గొంటారు. 100 కంటే ఎక్కువ దేశాల నుండి హోస్ట్ చేయబడిన కొనుగోలుదారులతో సహా విభిన్న అంతర్జాతీయ ప్రేక్షకులతో, ఈవెంట్ భారతీయ ఆహార కంపెనీలకు ఈ మార్కెట్‌లలోని స్థానిక జనాభాను చేరుకోవడానికి అసమానమైన అవకాశాన్ని అందిస్తుంది, ఇది కేవలం భారతీయ డయాస్పోరాను మించిపోయింది.ఇండస్‌ఫుడ్ 2025, ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ క్యులినరీ అసోసియేషన్స్ (ఎఆఅం) భాగస్వామ్యంతో భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రతిష్ఠాత్మకమైన ఆసియా ప్రెసిడెంట్స్ ఫోరమ్‌ను నిర్వహించడం గర్వంగా ఉంది. ఈ ల్యాండ్‌మార్క్ ఈవెంట్ ఆసియా అంతటా జాతీయ చెఫ్ అసోసియేషన్‌ల 30 మందికి పైగా అధ్యక్షులను ఒకచోట చేర్చుతుంది. ప్రదర్శనలో భాగంగా ఆహార తయారీ మరియు అగ్రిటెక్ రంగాలపై దృష్టి సారించే రెండు మెగా సమ్మిట్‌లు.

న్యూఢిల్లీలో మాల్దీవుల రక్షణ మంత్రి మహమ్మద్ ఘసన్ మౌమూన్‌తో సమావేశమైన రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, జనవరి 7:రక్షా మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ జనవరి 08, 2025న న్యూ ఢిల్లీలో మాలీవుల రక్షణ మంత్రి శ్రీ మహమ్మద్ ఘసన్ మౌమూన్‌తో ద్వైపాక్షిక సమావేశాన్ని నిర్వహించనున్నారు. చర్చల సందర్భంగా, శిక్షణ, సాధారణ వ్యాయామాలతో సహా ద్వైపాక్షిక రక్షణ సహకారం యొక్క వివిధ కోణాలను ఇద్దరు మంత్రులు సమీక్షిస్తారు. , మాల్దీవుల జాతీయ రక్షణ దళాల సామర్థ్యాన్ని అలాగే రక్షణ సరఫరాను మెరుగుపరచడానికి రక్షణ ప్రాజెక్టులు, వర్క్‌షాప్‌లు మరియు సెమినార్‌లు పరికరాలు ఉ దుకాణాలు.

భారతదేశం మరియు మాల్దీవులు ఆధ్యాత్మిక, చారిత్రక, భాషా మరియు జాతి సంబంధాలను పంచుకుంటున్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతం (ఎూఖీ)లో స్థిరత్వం మరియు శ్రేయస్సును తీసుకురావడానికి ఉద్దేశించిన భారతదేశపు 'నైబర్‌హుడ్ ఫస్ట్' విధానంలో మాల్దీవులు ప్రత్యేక స్థానాన్ని ఆక్రమించింది. అలాగే, ఎూఖీ యొక్క భద్రత మరియు భద్రతను నిర్వహించడంలో రెండు దేశాలు కీలక పాత్రధారులు, తద్వారా ఈ ప్రాంతంలో అందరికీ భద్రత మరియు వృద్ధి (సాగర్) అనే భారతదేశ దృష్టికి దోహదపడతాయి.

మాల్దీవుల రక్షణ మంత్రి జనవరి 08 నుండి 10, 2025 వరకు భారతదేశంలో మూడు రోజుల పర్యటనలో ఉంటారు. ఆయన బస సమయంలో గోవా మరియు ముంబైలను కూడా సందర్శిస్తారు.

పంచాయతీ రాజ్ ఇన్‌స్టిట్యూట్‌లతో సమావేశమైన భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, జనవరి 7:పంచాయితీ రాజ్ సంస్థల షెడ్యూల్డ్ తెగ మహిళా ప్రతినిధుల బృందం రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్‌లో భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్మును కలిసింది.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు లోక్‌సభ సెక్రటేరియట్‌తో కలిసి జాతీయ మహిళా కమిషన్ నిర్వహించిన 'పంచాయత్ సే పార్లమెంట్' కార్యక్రమం కింద ఈ బృందం ఢిల్లీలో ఉంది.

సభను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగిస్తూ పంచాయతీరాజ్ సంస్థలు మన ప్రజాస్వామ్యానికి పునాది రాయి అని అన్నారు.

వారు అట్టడుగు స్థాయిలో పాలన మరియు సమాజ అభివృద్ధికి ఒక వేదికను అందిస్తారు. మహిళా సాధికారతలో ఈ సంస్థలు కీలక పాత్ర పోషించాయి.

దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ సంస్థలు మరియు గ్రామీణ స్థానిక సంస్థలలో ఎన్నికైన సభ్యులుగా 14 లక్షల మంది మహిళలు పనిచేస్తున్నారని, ఇది మొత్తం ఎన్నికైన ప్రతినిధులలో 46 శాతం అని ఆమె పేర్కొన్నారు.

ఈ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు చాలా రాష్ట్రాలు రిజర్వేషన్ పరిమితిని 50 శాతానికి పెంచాయని ఆమె చెప్పారు.

డెలివరీ ఆఫ్ యార్డ్ 132 (LSAM 22)

న్యూఢిల్లీ, జనవరి 7:ఎనిమిదవ మందుగుండు కమ్ టార్పెడో కమ్ మిస్సైల్ బార్జ్, LSAM 22 (యార్డ్ 132) ప్రవేశ కార్యక్రమం 06 జనవరి 25న ముంబైలోని నావల్ డాక్‌యార్డ్‌లో జరిగింది. ఇండక్షన్ సెర్మనీకి ముఖ్య అతిథిగా ఫ్లీట్ మెయింటెనెన్స్ యూనిట్ అధికారి ఇన్ చార్జి సీఎండీ వినయ్ వెంకటరామ్ హాజరయ్యారు.

పదకొండు ఎఅఅఓ బార్జ్‌ల నిర్మాణం మరియు డెలివరీ కోసం ఓ/బ సూర్యదీప్త ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. లిమిటెడ్, థానే 05 మార్చి 21న, MSME షిప్‌యార్డ్. ఏడుఆజుజవీ బార్జ్‌లు ఇప్పటికే డెలివరీ చేయబడ్డాయి మరియు షిప్‌యార్డ్‌కు నాలుగు సులేజ్ బార్జ్‌ల నిర్మాణం మరియు డెలివరీ కోసం భారత నౌకాదళానికి కాంట్రాక్ట్ కూడా ఇవ్వబడింది, తద్వారా MSMEలను ప్రోత్సహించడంలో భారత నౌకాదళం యొక్క నిబద్ధతను హైలైట్ చేస్తుంది.

షిప్‌యార్డ్ భారతీయ షిప్ డిజైనింగ్ సంస్థతో కలిసి దేశీయంగా ఈ బార్జ్‌లను రూపొందించింది మరియు తరువాత సముద్రతీరాన్ని నిర్ధారించడానికి విశాఖపట్నంలోని నావల్ సైన్స్ అండ్ టెక్నలాజికల్ లాబొరేటరీలో పరీక్షించబడింది. భారతీయ రిజిస్టర్ ఆఫ్ షిప్పింగ్ యొక్క సంబంధిత నావికా నియమాలు మరియు నిబంధనలకు అనుగుణంగా ఈ బార్జ్‌లు నిర్మించబడ్డాయి. ఈ బార్జ్‌లు భారత ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా మరియు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమాలకు గర్వకారణం.

ఈ బార్జ్‌ల ఇండక్షన్ భారత నౌకాదళ ప్లాట్‌ఫారమ్‌లకు జెట్టీలతో పాటు మరియు బయటి నౌకాశ్రయాల వద్ద రవాణా, ఎంబార్కేషన్ మరియు ఆర్టికల్స్/ మందుగుండు సామగ్రిని దించేయడం ద్వారా భారత నౌకాదళం యొక్క కార్యాచరణ కట్టుబాట్లకు ప్రేరణనిస్తుంది.

'చందు'కి జాతీయ బహుమతి

ఖమ్మం, జనవరి 7 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి వ్యక్తిగత ఛాయ చిత్రగ్రాహకుడిగా పనిచేస్తున్న చందుకి జాతీయ స్థాయి ఘనత దక్కింది. జనవరి 5,6వ తేదీలలో హుస్సేన్ ఖాన్ ఆధ్వర్యంలో ఒడిస్సా రాష్ట్రంలో సెవెంత్ నేషనల్ వర్మాఫ్ పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో కన్సోలేషన్ విభాగంలో ప్రథమ బహుమతి లభించింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహరాష్ట్ర,ఒడిస్సా సహా పలు రాష్ట్రాలకు చెందిన 120మందికి పైగా దిగ్గజ ఫొటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గిరిజన జాతిలోని బొండాస్ అనే ఓ తెగకు సంబంధించిన వారి సాంప్రదాయ వేషధారణ,నృత్యాలు,జీవన శైలి విధానాలపై ఈ వర్క్ షాపు జరిగింది. ఇందులో దిగ్గజ ఫొటోగ్రాఫర్లతో పోటీపడిన చందుకి కన్సోలేషన్ విభాగంలో బహుమతి లభించడం విశేషం. చందుకి జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల జిల్లాకు చెందిన ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలుపుతున్నారు.

పట్టాలు తప్పిన గూడ్స్ ట్రైన్

-నడికుడి సమీపంలో ఘటన

-సికింద్రాబాద్ - గుంటూరు మధ్య నిలిచిన రైళ్ల రాకపోకలు

-లోకోపైలట్ అప్రమత్తతతో తప్పిన ప్రమాదం

హైదరాబాద్, జనవరి 7: సికింద్రాబాద్ - గుంటూరు మధ్య రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. మంగళవారం ఇదే లైన్‌లో పొందుగల - నడికుడి మధ్యలో గూడ్స్ పట్టాలు తప్పింది. లోకోపైలట్ అప్రమత్తం కావడంతో గూడ్స్‌కు పెను ప్రమాదం తప్పింది. ఇది సింగిల్ లైన్ కావడంతో సికింద్రాబాద్-నడికుడి-గుంటూరు మధ్య రాకపోకలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి.

గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో ఎక్కడికక్కడే ఇతర ట్రైన్ల రాకపోకలు నిలిచిపోయాయి. మిర్యాలగూడ రైల్వేస్టేషన్ లో తిరుమల స్పెషల్ రైలును నిలిపివేశారు. నర్సాపూర్, కాచిగూడ ఎక్స్‌ప్రెస్ రైళ్లు నిలిచిపోయాయి.

మరో మూడు రైళ్లను విజయవాడ మీదుగా హైదరాబాద్ మళ్లిస్తున్నారు. అలాగే గూడ్స్ కూడా నిలిచిపోయాయి.

ట్రాక్ పునరుద్ధరణ పనులు

ఈ ఘటన సమాచారం అందుకున్న రైల్వే అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని పునరుద్ధరణ పనులు చేపట్టారు. మధ్యాహ్నానికి ట్రాక్ పునరుద్ధరణ పనులు పూర్తి కావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. సాయంత్రం నుంచి రైళ్ల రాకపోకలు పునరుద్ధరించే అవకాశం ఉంది.

నత్రజని వినియోగ సామర్థ్యాన్ని పెంచే కొత్త పద్ధతి పంట దిగుబడిని నిలకడగా పెంచడంలో సహాయపడుతుంది

న్యూఢిల్లీ, జనవరి 7:మొక్కలలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలను తగ్గించడం వలన బియ్యం మరియు అరబిడోప్సిస్‌లో నత్రజని తీసుకోవడం మరియు నైట్రోజన్ వినియోగ సామర్థ్యం గణనీయంగా మెరుగుపడుతుందని పరిశోధకులు నిరూపించారు. మొక్కలలో ఔ స్థాయిలను తగ్గించే మార్గాలను కనుగొనడానికి పరిశోధకులను ప్రోత్సహించే మెరుగైన, స్థిరమైన మరియు సమర్థవంతమైన వ్యవసాయ పద్ధతుల కోసం అధ్యయనం మంచి మార్గాన్ని అందిస్తుంది.

ప్రస్తుతం ఉన్న సాంకేతికతలు ప్రాథమికంగా అకర్బన నత్రజని ఎరువులను విభజించబడిన మోతాదులలో ఉపయోగించడం,ఎరువుల నెమ్మదిగా విడుదల చేయడం మరియు మొదలైన వాటిపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరిస్తాయి. అయినప్పటికీ, ఈ పద్ధతులు రైతులకు అదనపు కార్యాచరణ ఖర్చులతో అనేక లోపాలను కలిగి ఉన్నాయి మరియు అధిక మొత్తంలో నైట్రోజన్ ఆక్సైడ్లు విడుదల చేయడం వలన పర్యావరణ అనుకూలమైనవి కావు. అవి అకర్బన ఎరువుల తయారీ సమయంలో ప్రపంచ గ్రీన్‌హౌస్ ఉద్గారాలకు కూడా దోహదం చేస్తాయి. కాబట్టి, ఆహార భద్రత మరియు పర్యావరణ స్థిరత్వానికి సంబంధించిన ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి శాస్త్రవేత్తలు ఔజఇని మెరుగుపరచడానికి మెరుగైన మార్గాలను కనుగొనడానికి ప్రయత్నిస్తున్నారు.

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ జీనోమ్ రీసెర్చ్ అధ్యయనం ప్రకారం, ఔ స్థాయిలను మాడ్యులేట్ చేయడం ద్వారా దైహిక స్థాయిలో మెరుగైన ఔజఇని సాధించవచ్చని, ఇది నైట్రేట్ ట్రాన్స్‌పోర్టర్‌లను, ముఖ్యంగా హై-అఫినిటీ ట్రాన్స్‌పోర్టర్లను (నియంత్రిస్తుంది. దైహిక ఔ స్థాయి యొక్క ఔషధ మరియు జన్యుపరమైన మానిప్యులేషన్ ద్వారా ఔజఇని మాడ్యులేట్ చేసే కొత్త మార్గం తక్కువ నత్రజని అప్లికేషన్‌తో లేదా తక్కువ నైట్రోజన్ లభ్యతతో దిగుబడిని మెరుగుపరచడానికి నవల పద్ధతుల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది.

డాక్టర్ జగన్నాథ్ స్వైన్, డాక్టర్ జగదీస్ గుప్తా కపుగంటి, డాక్టర్ నిధి యాదవ్, డాక్టర్ సంజీబ్ బాల్ సమంత్‌లతో కూడిన బృందం వైల్డ్ టైప్ మొక్కలను ఔ దాత (రాఔెంఖ) మరియు ఔ స్కావెంజర్ తో చికిత్స చేసే ఔషధ విధానాన్ని అమలు చేసింది. ఔజఇ పర్యవేక్షించబడింది.

సహజమైన NO స్కావెంజర్ అయిన ఫ్లెటోగ్లోబిన్‌ను అతిగా ఎక్స్‌ప్రెస్ చేయడం ద్వారా, NRT2.1 మరియు NRT2.4 వంటి హై-అఫినిటీ నైట్రేట్ ట్రాన్స్‌పోర్టర్‌ల (ఊయలు) వ్యక్తీకరణ పెరిగింది, ముఖ్యంగా తక్కువ ఔ పరిస్థితులలో మరింత సమర్థవంతమైన నత్రజని తీసుకునేందుకు దారితీసింది. షూట్ నైట్రోజన్ స్థాయి, అమైనో యాసిడ్ కంటెంట్ మరియు మొత్తం మొక్కల పెరుగుదలను అధ్యయనం చేయడం ద్వారా NUE అంచనా వేయబడింది.

ఈ వినూత్న విధానం సాంప్రదాయ, ఖరీదైన మరియు పర్యావరణ హానికరమైన ఎరువుల నుండి భిన్నంగా ఉంటుంది. బదులుగా, ఇది HATలను నియంత్రించడానికి జన్యుపరంగా మరియు ఔషధశాస్త్రపరంగా NO స్థాయిలను మాడ్యులేట్ చేస్తుంది, తగ్గిన నత్రజని ఇన్‌పుట్‌లతో పంట దిగుబడిని పెంచడానికి స్థిరమైన పరిష్కారాన్ని అందిస్తుంది.

ప్రేమను నిరాకరిస్తున్నాడనీ ప్రియురాలి తండ్రి కళ్ళల్లో కారం కొట్టి కత్తితో దాడి

ఏలూరు జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : ప్రేమను నిరాకరిస్తున్నాడనీ ప్రియురాలి తండ్రిని కత్తితో దాడి చేసాడు ఓ ప్రేమోన్మాది. ఈ దారుణమైన ఘటన నూజివీడులో చోటుచేసుకుంది. నూజివీడు కృష్ణావిలాస్ కాలనీకి చెందిన యువతి తండ్రి సాంబశివరావు కళ్ళల్లో కారం కొట్టి మెడపై కత్తితో దాడి చేసి యువకుడు జుట్రూ బాబీ పరారైయ్యాడు.గత కొంతకాలంగా సాంబశివరావు కుమార్తెను ప్రేమిస్తున్నానంటూ వెంటబడుతూ నిందుతుడు బాబీ వేధిస్తున్నట్లు తెలుస్తోంది. తమ కూతురును ప్రేమ పేరుతో ఇబ్బందిపెడుతున్నాడని యువకుడు బాబీపై యువతి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.తనపై కేసు పెట్టారనే కక్షతో ఇంట్లో నుండి బయటకు వస్తున్న యువతి తండ్రి సాంబశివరావుపై విచక్షణరహితంగా కత్తితో దాడి చేశాడు యువకుడు బాబీ. తీవ్రగాయాలతో ఉన్న సాంబశివరావును చికిత్స నిమిత్తం వెంటనే కుటుంబసభ్యులు నూజివీడు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేడు ప్రధాని మోదీ విశాఖకు రాక

-కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మోదీ తొలి పర్యటన
-భారీగా ఏర్పాట్లు చేస్తున్న ప్రభుత్వం
-పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
-విశాఖ ఆంధ్ర వర్శిటీ గ్రౌండ్ లో బహిరంగ సభ
-హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్



విశాఖపట్నం, జనవరి 7: ఎపిలో బిజెపి, తెలుగుదేశం, జనసేన కూటమి ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత తొలిసారి ప్రధాని మోడీ ఎపిలో పర్యటించనున్నారు.. విశాఖ వేదికగా రేపు జరిగే కార్యక్రమాలలో ఆయన ప్రధాని హోదాలో పాల్గొననున్నారు. ప్రధాని పర్యటన ఏర్పాట్ల కోసం మంత్రి నారా లోకేష్ గత రెండు రోజుల నుంచి విశాఖలోనే మకాం వేశారు.. ఇక విశాఖలో ఆంధ్ర యూనివర్శిటీ గ్రౌండ్ లో రేపు జరగబోయే ప్రధాని మోడీ సభా ప్రాంగణాన్నిఎస్పీజీ ఇప్పటికే ఆధీనంలోకి తీసుకుంది.. ఇక ఇంజనీరింగ్ గ్రౌండ్ కు 2 కిలోమీటర్ల పరిధిలో స్థానిక ప్రజలకు ఆధార్ వెరిఫికేషన్ పూర్తి చేశారు.. బయట నుండి వచ్చే వ్యక్తులపై నిఘా ఉంచనున్నారు పోలీసులు.. ఇక, నేడు, రేపు సభా పరిసర ప్రాంతాల్లో నో ప్రయివేట్ డ్రోన్ ఫ్లై విధించారు.. ఈ నేపథ్యంలో సభా ప్రాంగణంలో అయిదు వేల మంది పోలీసులు చేరుకున్నారు? 35 మంది ఐపీఎస్ అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షణ చేస్తున్నారు..

సిరిపురం దత్ ఐ లాండ్ నుండి సభా ప్రాంగణం వరకు సుమారు 1.5 కిలో మీటర్ల రోడ్ షో జరగనుంది.. ఈ రోడ్ షో 45 నిముషాల పాటు కొనసాగనుంది. సభా ప్రాంగణం దగ్గరే కావడంతో ప్రజలకు అభివాధం చేస్తూ రోడ్ షో నెమ్మదిగా సాగనుంది.. రోడ్ షో లో మోడీతో పాటు ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కలిసి పాల్గొనున్నారు.. ఉత్తరాంధ్ర జిల్లాల నుండి సుమారు 3 లక్షల మంది ప్రజలు హాజరు అవుతారని అంచనా వేస్తున్నారు..

రోడ్ షోకు భారీ ఏర్పాట్లు..

విశాఖలో రేపు ప్రధాని నరేంద్ర మోడీ సభకు, రోడ్ షో కు చక చకా ఏర్పాట్లు జరుగుతున్నాయి.. అన్ని కార్యక్రమాలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లు పాల్గొననున్నారు. దీంతో పూర్తి స్థాయిలో ఏర్పాట్లు లో నిమగ్నమయ్యారు అధికారులు..

మరో వైపు కూటమి నాయకులు వరుస సమీక్షలు నిర్వహిస్తు బిజీ బిజీగా కనిపిస్తున్నారు? రేపు సుమారు మూడు లక్షల మందిని సమీకరించాలని లక్ష్యంగా ప్లానింగ్ చేస్తున్నారు.. ఉత్తరాంధ్ర జిల్లాలు శ్రీకాకుళం, విజయనగరం, ఉమ్మడి విశాఖ జిల్లాల నుంచి ప్రజల తరలింపుకు సుమారు 7000 వాహనాల కేటాయించారు.. సభకు హాజరయ్యే ప్రజల కోసం సుమారు 3 లక్షల ఆహార పొట్లాలు సిద్ధం చేయనున్నారు.. ప్రధాని టూర్ దృష్ట్యా రేపు ఉమ్మడి విశాఖలో పలు విద్యా సంస్థలకు సెలవు ప్రకటించే అవకాశం కనిపిస్తుంది.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.. రూట్, రోప్ పార్టీలు, స్ట్రైకింగ్ ఫోర్స్, డామినేషన్ టీమ్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ ఏర్పాట్లు ట్రైల్ రన్స్ జరుగుతున్నాయి..

గ్రౌండ్ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అనిత ..

ఇక, ఏయూ గ్రౌండ్ లో ప్రధాని మోడీ సభ ఏర్పాట్లను మంత్రి నారా లోకేష్ తో కలసి పరిశీలించారు హోం మంత్రి వంగలపూడి అనిత. పోలీస్ ఉన్నతాధికారులకు పలు సూచనలు చేశారు.. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ, ప్రధాని మోడీ రాక కోసం ఆంధ్రప్రదేశ్ ఎదురుచూస్తుందని అన్నారు.. ఈ సందర్భంగా ప్రధాని వేలకోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. తన నియోజకవర్గం పాయకరావుపేట బల్క్ డ్రగ్ పార్క్ శంకస్థాపన చేస్తారని అంటూ దీనికి అనుమతి ఇచ్చిన ప్రధాని మోడీ ప్రత్యేకమైన ధన్యవాలు తెలిపారు అనిత.అలాగే ప్రజలు ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. 2019 నుండి 2024 వరకు పాయకరావుపేటలో ఒక్క కంపెనీ కూడా రాలేదని . ఇప్పుడు బల్స్ డ్రగ్ పార్క్, స్టీల్ ప్లాంట్ రాబోతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వాటివలంల పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు రానున్నాయని వివరించారు వంగలపూడి అనిత..

10 నుండి 19వ తేది వరకు వైకుంఠ ద్వార దర్శనాలు.. భారీగా ఏర్పాట్లు

-జనవరి 9న ఎస్ఎస్ డీ టోకెన్ల జారీ
-3వేల మంది పోలీసులు, 1550 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు
-ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా 12వేల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ పాయింట్లు

ఇతర భక్తులకు ఇబ్బంది కలగకుండా టోకెన్లు, టికెట్లు కలిగిన భక్తులు మాత్రమే నిర్దేశించిన తేది, సమయం ప్రకారం క్యూలైన్ వద్దకు రావాలని విజ్ఞప్తి
-టీటీడీ ఈవో
జె.శ్యామలరావు

తిరుపతి, జనవరి 7: తిరుమల శ్రీవారి ఆలయంలో జనవరి 10వ తేది నుండి 19వ తేది వరకు నిర్వహించనున్న వది రోజుల వైకుంఠద్వార దర్శనాలకు అంగరంగ వైభవంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు టీటీడీ ఈవో జె.శ్యామలరావు తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో మంగళవారం ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన వైకుంఠ ఏకాదశి ఏర్పాట్ల గురించి మీడియాకు వివరించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలు..

10వ తేది నుండి 19వ తేది వరకు 10 రోజుల పాటు శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచబడతాయి.

జనవరి 10వ తేది ఉదయం 4.30 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభమవుతాయి. 8 గంటలకు సర్వ దర్శనాలు ప్రారంభమవుతాయి.

జనవరి 10న వైకుంఠ ఏకాదశి నాడు ఉదయం 9 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు స్వర్ణరథంపై ఆలయ నాలుగుమాడ వీధులలో భక్తులకు దర్శనమిస్తారు.

అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి 4 గంటల వరకు మలయప్పస్వామి వాహన మండపంలో భక్తులకు దర్శనమిస్తారు.

జనవరి 11న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5.30 నుండి 6.30 గంటల వరకు చక్రస్నానం నిర్వహిస్తాం.

సర్వ దర్శన టోకెన్లు..

తిరుపతిలోని 8 కేంద్రాల్లో ఏర్పాటు చేసిన 90 కౌంటర్లలో, తిరుమలలో ఏర్పాటు చేసిన ఒక కేంద్రంలోని 4 కౌంటర్లలో ఖూఆ టోకెన్లు జారీ.

జనవరి 9వతేది ఉదయం 5 గంటలకు 10, 11, 12 తేదీలకు సంబంధించి 1.20 లక్షల టోకెన్లను భక్తులకు కేటాయింపు. 13వ తేది నుండి 19వ తేది వరకు ఏరోజుకారోజు టోకెన్లు జారీ. సామాన్య భక్తులకు పెద్ద పీఠ వేస్తూ పదిరోజులకు గాను 4.32 లక్షల ఎస్ఎస్ డీ టోకెన్ల జారీ.

తిరుపతిలోని ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణు నివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల వాసులకు బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఎస్ డీ టోకెన్లు జారీ.

ఇప్పటికే పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి 1.40 లక్షలఖూఇ టికెట్లను, 19500 శ్రీవాణి టికెట్లను ఆన్ లైన్ లో విడుదల.

ప్రోటోకాల్ ప్రముఖులకు మినిహా వీఐపీ బ్రేక్, వృద్ధులు, చంటిపిల్లలు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, ఇతర దర్శనాలు పది రోజుల పాటు రద్దు.

తిరుమలలో వసతి గదులు తక్కువగా ఉన్న కారణంగా దర్శన టోకెన్లు కలిగిన భక్తులను మాత్రమే క్యూలైన్లలోకి అనుమతి. భక్తులు క్యూలైన్లలో వేచి ఉండే సమయాన్ని నివారించేందుకు తమకు కేటాయించిన తేది, సమయానికే దర్శనానికి రావాలని విజ్ఞప్తి.

దాదాపు 7 లక్షల మందికి పైగా వైకుంఠ ద్వార దర్శనాలు చేసుకునేందుకు ఏర్పాట్లు.

జనవరి 9వ తేదిన అదేరోజు శ్రీవారి దర్శనానికి సంబంధించి తిరుపతిలో ఇచ్చే ఎస్ఎస్ డీ టోకెన్లు జారీ నిలిపివేత.

శ్రీవారి మెట్టు మార్గంలోని టోకెన్ జారీ కౌంటర్లు జనవరి 19వ తేది వరకు మూసివేత

ఎక్కువమంది సామాన్య భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం కల్పించేందుకు ఈ పదిరోజులు సిఫార్సు లేఖలు స్వీకరించబడవు.

వసతి..

పది రోజుల పాటు తిరుమలలో వసతి గదుల ఆన్ లైన్ బుకింగ్ రద్దు. సామాన్య భక్తులకు సీఆర్వోలో వసతి గదుల కేటాయింపు.

8వ తేది నుండి 11వ తేది వరకు 4 రోజుల పాటు తిరుమలలోని ఓఃఅ, ఛఖీఖ, ఃఅ, కాటేజ్ డోనార్ స్కీమ్ అలాట్మెంట్ కౌంటర్లు మూసివేత.

ట్రాఫిక్..

తిరుమలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడకుండా దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.

యంబీసీ, ఔటర్ రింగ్ రోడ్ , రామ్ భగీచా ఏరియా, పరకామణి భవనం, అర్చక నిలయం సమీపంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు.

టికెట్లపై ఎంట్రీ పాయింట్, అలైటింగ్ పాయింట్, పార్కింగ్ పాయింట్, పికప్ పాయింట్ వివరాలు ముద్రణ. ఆ వివరాల మేరకు తమకు కేటాయించిన సమయానికే వాహనాల్లో రావాలని భక్తులకు విజ్ఞప్తి.

భద్రతా ఏర్పాట్లు..

తిరుపతిలో సర్వ దర్శన టోకెన్ల జారీ కేంద్రాల్లో, తిరుమలలో భక్తులకు ఇబ్బంది లేకుండా దాదాపు 3వేల మంది పోలీసులు, 1550 మంది టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తో పటిష్ట భద్రతా ఏర్పాట్లు.

తిరుమలలో 2770 సీసీ కెమెరాలు, తిరుమల తిరుపతి ఖూఆ కౌంటర్లలో అదనంగా 50 కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ.

అన్న ప్రసాదాలు...

భక్తులకు ఉదయం 6 గంటల నుండి రాత్రి 12 గంటల వరకు నిరంతరాయంగా మంచినీరు, అన్న ప్రసాదాలు పంపిణీ.

అన్న ప్రసాద కేంద్రాలతో, ఫుడ్ కౌంటర్లు ద్వారా అన్న ప్రసాదాలు పంపిణీ. సాంబారన్నం, పాలు, టీ, స్నాక్స్, మంచి నీరు పంపిణీ.

అలంకరణ...

విద్యుత్, పుష్పాలంకరణపై ప్రత్యేక దృష్టి. మైసూర్ దసరా ఉత్సవాల్లో విద్యుత్ అలంకరణ చేపట్టే నిపుణులతో ఈ ఏడాది ప్రత్యేక విద్యుత్ అలంకరణ. పౌరాణిక పాత్రలతో పుష్పాలంకరణ.

క్యూలైన్ల నిర్వహణ..

క్యూలైన్ల నిర్వహణకు దాదాపు 3వేల మంది యువ శ్రీవారి సేవకులు, ఔఅఅ, స్కౌట్స్ అండ్ గైడ్స్ సేవల వినియోగం.

పారిశుద్ధ్యం

తిరుమలలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి. ఈ పదిరోజులకు గాను 2082 మందికి అదనంగా 150 మంది పారిశుద్ధ్య సిబ్బంది ఏర్పాటు.

ముఖ్యమైన ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగింపు. తిరుమలలోని రోడ్లన్ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు.

ప్రచార విభాగం

టీటీడీ సమాచార కేంద్రాలు, ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఎస్వీబీసీ నాలుగు చానళ్లు, ఎస్వీబీసీ రేడియో, ఆల్ ఇండియా రేడియో, టీటీడీ వెబ్ సైట్, టీటీడీ సోషియల్ మీడియా, టీటీడీ బ్రాడ్ కాస్టింగ్ విభాగం ద్వారా విస్తృత ప్రచారం.

భక్తులకు సమాచారం తెలిపేందుకు వీలుగా విరివిగా సూచిక బోర్డులు ఏర్పాటు.

భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించిన ఎస్ఎస్ డీ టోకెన్లు జారీ చేసే కౌంటర్ల వద్ద గూగుల్ లొకేషన్ మ్యాప్స్ ఏర్పాటు.

ఈ కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జేఈవోలు గౌతమి, వీరబ్రహ్మం, తిరుపతి ఎన్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో శ్రీధర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఫార్ములా ఈ కార్ రేస్.. ఏపీలో సోదాలు

అమరావతి జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. తెలంగాణ హైకోర్టు తీర్పుతో ఏసీబీ అధికారులు ఫార్ములా ఈ రేసు కేసులో దూకుడు పెంచారు. ఫార్ములా-ఈ కేసులో పలుచోట్ల ఏసీబీ అధికారులు రంగంలోకి దిగి సోదాలు చేపట్టారు. ఈ కేసుతో ఆంధ్రప్రదేశ్‌తోనూ లింక్ ఉందని అధికారులు గుర్తించారు. దీంతో ఏసీబీ అధికారులు ఇవాళ(మంగళవారం) ఏపీకి వెళ్లి సోదాలు నిర్వహించారు. పలు కార్యాలయాల్లో సోదాలు నిర్వహించి కీలక డాంక్యుమెట్లను స్వాధీనం చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. మచిలీపట్నంలో ఏన్ అర్బన్ డెవలపర్స్ కార్యాలయంలోకి ఏసీబీ అధికారులు ప్రింటర్లు తీసుకువెళ్లారు. పలు డాక్యుమెంట్లను ఏసీబీ బృందం కాపీలు తీసుకుంటున్నారు.మొత్తం 12 మంది ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ కార్ రేస్‌కు సంబంధించి నిధులు ఏ అకౌంట్ నుంచి వచ్చాయనే అంశంపై ఏసీబీ అధికారులు ఆరా తీస్తున్నారు. సిబ్బందిని అడిగి పలు వివరాలు సేకరిస్తున్నారు. తెలంగాణ నుంచి వచ్చిన ఏసీబీ ఉన్నతాధికారుల బృందం తనిఖీలు చేస్తోంది. ఇప్పటికే హైదరాబాద్‌లో ఏసీబీ బృందం ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. చలమశెట్టి సునీల్‌కు చెందిన గ్రీన్కో అనుబంధ సంస్థ అని తెలంగాణ పోలీసులు చెబుతున్నారు. చలమశెట్టీ సునీల్ జన్మస్థలం కృష్ణా జిల్లా మచిలీపట్నం. సునీల్ తల్లి వెంకటలక్ష్మి గతంలో బందర్ మున్సిపల్ చైర్మన్‌గా పనిచేశారు. తెలంగాణ నుంచి ఉదయాన్నే ఏసీబీ బృందం అధికారులు వచ్చారు. పై అధికారుల ఆదేశాల మేరకే తాము సోదాలు చేస్తున్నామని తెలంగాణ ఏసీబీ అధికారులు తెలిపారు.

ఇందిరమ్మ ఇంట్లో సర్వే వేగవంతం చేయాలి

-జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి.
-జిల్లా ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్.

సంగారెడ్డి, జనవరి 06(నేటి నిజం ప్రతినిది) జిల్లాలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే పై అధికారులతో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సోమవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే పగడ్బందీగా నిర్వహించాలని మండల అధికారులను ఆదేశించారు .సొంత స్థలం ఉన్న అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను ప్రధాన్యాతా క్రమం లో మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆయా మండలాలలో జరుగుతున్న సర్వే పైన మండల ఆధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు . అర్హులైన నిరుపేదలకు ఖాళీ స్థలం ఉన్న వారికి మొదటి విడత లో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఇంటింటి సర్వే జరుపుతున్నట్లు తెలిపారు. సర్వేలో ఖాళీ స్థలం ఉండి ఇల్లు లేని వారికి , ఇండ్లు కూలిపోయిన వారికి, ఇల్లు శిథిలావస్థలో ఉన్న వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు. సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్. మనోజ్ హౌసింగ్ పీడీ. చలపతి, జెడ్పి సీఈవో జానకిరామ్ తదితరులు పాల్గొన్నా

ప్రజావాణికి 85 దరఖాస్తులు

సంగారెడ్డి, జనవరి 06 (నేటి నిజం ప్రతినిది) ప్రజల సమస్యలను పరిష్కరించడం లక్ష్యంగా అధికారులు విధులు నిర్వహించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు సూచించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి 85 మంది సమస్యల పరిష్కారం కోసం అర్జీలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అర్జీలు అన్నింటినీ తక్షణమే పరిష్కరించి సంబంధిత అధికారులు సత్వరవరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజల ప్రధాన సమస్యలపై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి,, డిఆర్ ఓ పద్మజా రాణి, ఆర్డీవో రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆవిష్కరణ సభ

గుతమొతార్

(గుల్జార్ కవిత్వ పరిమళం)

స్వేచ్ఛానువాదం:వెన్నెల సత్యం



వేదిక: షోయబ్ హాల్, సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్

11-01-2025 శనివారం మ.2 గం.లకు

సభాధ్యక్షులు: కె.ఆనందచారి(తెలంగాణ సాహితి,రాష్ట్ర ప్ర.కార్యదర్శి)

ఆవిష్కర్త: డా. ఏనుగు నరసింహారెడ్డి (ప్రముఖ కవి, విమర్శకులు)

గౌరవ అతిథులు

మౌనశ్రీ మల్లిక్ ప్రముఖ కవి, నిసీగేయ రచయిత

జెల్ది విద్యాధరరావు ప్రముఖ కవి, IRS అధికారి

రాపోలు సీతారామరాజు దక్షిణాఫ్రికా తెలుగు సాహిత్య వేదిక

డా.వి.జయప్రకాశ్ కవి మిత్రుడు

వందన సమర్పణ: మోహనకృష్ణ అనంతోజు

నిర్వహణ తెలంగాణ సాహితి

'జన నాయకుడు' అనే పోర్టల్ ను సిఎం ప్రారంభించిన చంద్ర బాబు

కుప్పం జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం కుప్పం నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా టిడిపి కార్యాలయంలో 'జన నాయకుడు' అనే పోర్టల్ ను సిఎం ప్రారంభించారు. పార్టీ కార్యకర్తల సమస్యలు, విజ్ఞప్తులను సీఎం పరిశీలించారు. ప్రతి కౌంటర్ వద్దకు స్వయంగా వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలపై ఫిర్యాదులను ఆన్ లైన్ లో రిజిస్టర్ చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఫిర్యాదు తీసుకున్న వెంటనే అక్కడిక్కడే ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని, అధికారులకు ఆదేశాలిస్తామని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

12న అరకులోయకు రానున్న సీజేఐ ఖన్నా

-గిరి గ్రామదర్శిని పరిశీలించేందుకు రాక
-బొర్రా గుహల సందర్శించే అవకాశం
-మన్యంలో టూర్‌లో మరో 25 మంది న్యాయమూర్తులు
-అనంతగిరి హిల్ రిసార్ట్స్‌లో అందరికీ విశ్రాంతి
-గిరిజనుల స్థితిగతులు స్వయంగా తెలుసుకునే చాన్స్
-ఆ రోజు పర్యాటకులకు అనుమతి లేదన్న అధికారులు

అమరావతి, జనవరి 7:సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాతోపాటు 25 మంది సుప్రీంకోర్టు న్యాయమూర్తులు ఈనెల 12వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్ ఈ విషయాన్ని తెలిపారు. చోడవరం 9వ అదనపు సెషన్స్ న్యాయమూర్తి రత్నకుమార్, జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడతో కలిసి అరకులోయ గిరిజన మ్యూజియానికి వచ్చిన పీవో.. న్యాయమూర్తుల పర్యటకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.

న్యాయమూర్తులు గిరిజన మ్యూజియంతోపాటు గిరి గ్రామదర్శినిని పరిశీలిస్తారని, అనంతగిరి హరిత హిల్ రిసార్ట్స్‌లో విశ్రాంతి తీసుకొన్న అనంతరం బొర్రాగుహలను సందర్శించి విశాఖపట్నం వెళ్తారని ఐటీడీఏ పీవో తెలిపారు. స్థానిక గిరిజనుల స్థితిగతులను, ఇక్కడి పరిస్థితులను న్యాయమూర్తులు నేరుగా తెలుసుకొనే అవకాశముందని, ఆ మేరకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. న్యాయమూర్తుల పర్యటన నేపథ్యంలో ఈనెల 12న గిరిజన మ్యూజియం, గిరి గ్

నాణ్యత అనేది కొలమానం మాత్రమే కాదు, ఆవిష్కరణను నడిపించే జీవన విధానం: శ్రీ ప్రహ్లాద్ జోషి

న్యూఢిల్లీ, జనవరి 7:నాణ్యత కేవలం కొలమానం కాదు; అది నిబద్ధత మరియు జీవన విధానం. ఇది ట్రస్ట్ యొక్క పునాదిని ఏర్పరుస్తుంది; ఈరోజు న్యూఢిల్లీలో జరిగిన బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (ఐమా) 78వ వ్యవస్థాపక దినోత్సవంలో ప్రసంగిస్తూ కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ మరియు నూతన ఉ పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ పురోగతికి అడ్డుపోస్తుంది మరియు ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది.

గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో ప్రభుత్వం 'సబ్కా సాత్, సబ్కా విశ్వాస్, సబ్కా వికాస్' అనే మార్గదర్శక సూత్రానికి అనుగుణంగా ప్రజలకు నాణ్యమైన ఉత్పత్తులను అందించడం మరియు పర్యావరణ అనుకూలమైన పర్యావరణం పై సున్నా లోపాలతో నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేయాలని ఉద్ఘాటించారు. భారతదేశం యొక్క పురోగతి దాని స్వంత ప్రమాణాల ద్వారా నిర్ణయించ బడుతుంది, అది స్థానికంగా ప్రభావం చూపడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడదు, అతను చెప్పాడు.

బ్యాగుల నుండి యంత్రాల వరకు మరియు ఇంజనీరింగ్ నుండి వైద్య వస్తువుల వరకు ప్రతి రంగంలో 23,500 కంటే ఎక్కువ ప్రమాణాలు అమలు చేయబడ్డాయి, శ్రీ జోషి చెప్పారు. 94% భారతీయ ప్రమాణాలు ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ స్టాండర్డైజేషన్ మరియు ఇంటర్నేషనల్ ఎలక్ట్రోటెక్నికల్ కమిషన్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని కూడా ఆయన పేర్కొన్నారు. 2014లో నిర్బంధ BIS ధృవీకరణ మరియు భారతీయ ప్రమాణాల అమలు కోసం నోటిపై చేయబడిన 106 ఉత్పత్తులను కవర్ చేసే కేవలం 14QCOల నుండి. దీనికి విరుద్ధంగా, నేడు, 760 ఉత్పత్తులను కవర్ చేసే 186 QCOలకు తెలియజేయబడిందని మంత్రి తెలియజేశారు.

ఇప్పటివరకు 44.28 కోట్లకు పైగా బంగారం, ఆభరణాలు/కళాఖండాలు హాల్‌మార్క్ చేయబడ్డాయి. వెండికి కూడా హాల్‌మార్కింగ్ కోసం వినియోగదారుల డిమాండ్ ఉందని శ్రీ జోషి అన్నారు మరియు ఐమా దాని గురించి చర్చించాలని కోరారు. బ్యూరో వారసత్వం మరియు నాణ్యత, విశ్వాసం మరియు శ్రేష్ఠత యొక్క ప్రధాన విలువలను సమర్థించడంలో తిరుగులేని నిబద్ధత కోసం కేంద్ర మంత్రి ప్రశంసించారు. వ్యవసాయం, తయారీ మరియు సాంకేతికతను ప్రోత్సహించే బహుళ రంగాలలో బిఐఎన్ క్వాలిటీ మార్కులు నమ్మకానికి చిహ్నంగా మారాయని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా హాజరైన శ్రీమతి. వినియోగదారుల వ్యవహారాల శాఖ కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. ఐమా యొక్క సహకారాన్ని ఆమె ప్రశంసించారు మరియు 78వ వ్యవస్థాపక దినోత్సవానికి చాలా ప్రాముఖ్యత ఉందని అన్నారు. బిఐఎస్ డైరెక్టర్ జనరల్ శ్రీ ప్రమోద్ కుమార్ తివారీ మాట్లాడుతూ, వినూత్న సాంకేతికతలు మరియు సృజనాత్మకతను స్వీకరించడం ద్వారా, బిఐఎన్ శ్రేష్ఠతతో ముందుకు సాగుతూ, దేశ ప్రగతిని నడిపిస్తూ మరియు దాని ఆకాంక్షలను నెరవేరుస్తోందని అన్నారు.

అక్రమ నీటి బోర్లపై.. జాతీయ హరిత ట్రిబ్యునల్ బృందం పరిశీలన

-సమాధానం చెప్పలేకపోయిన అధికారులు

అమరావతి, జనవరి 7: సర్వేపల్లి నియోజకవర్గం పరిధిలోని ముత్తుకూరు, పంటపాలెం గ్రామపంచాయతీల్లో నిబంధనలకు విరుద్ధంగా వాల్టా చట్టాన్ని అతిక్రమించి అనధికారకంగా బోర్లు వేసుకుని భూగర్భ జలాలు తోడేస్తున్న వైనంపై జాతీయ హరిత ట్రిబ్యునల్ బృందం మంగళవారం పర్యటించింది. ఢిల్లీకి చెందిన నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్ తరపున విశాఖపట్నం నుంచి భూగర్భ జలాల డిప్యూటీ డైరెక్టర్ దామోదర్ లక్ష్మీనారాయణ, ఉన్నతాధికారులు చంద్ర లీల, ఓబులేసు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు వచ్చారు.

మొదట తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ రాజ్ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. విచారణకు వచ్చిన అధికారుల ఎదుట పిటిషన్ దారులు వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు - ముత్తుకూరు ప్రధాని రోడ్డు మార్గంలో అక్రమంగా ఏర్పాటైన నీటి వినియోగం బోర్లు, అదేవిధంగా పంటపాలెంలో కూడా అక్రమ బోర్లు పరిశీలించారు.

జాతీయ హరిత ట్రిబ్యునల్ బృందం అడిగిన ప్రశ్నలకు రెవెన్యూ శాఖ అధికారులు కొంతమంది సమాధానం చెప్పలేక నీళ్లు నమిలారు. అక్రమ బోర్లు ఏర్పాటు చేసుకున్న భూములు సర్వే నెంబర్లు, భూగర్భ జలాలు తోడివేస్తున్న వారు ఎవరనే విషయాలపై సమగ్రంగా నివేదిక తయారు చేయాలని జాతీయ హరిత ట్రిబ్యునల్ బృందం రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించింది. ఈ కార్యక్రమంలో అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆరబెట్టి తీసుకురండి.. పసుపు రైతులకు ఎమ్మెల్యే సూచన

నిజామాబాద్, జనవరి 7:పసుపు రైతులు మార్కెట్ యార్డుకు ఆరబెట్టిన పసుపును మాత్రమే తీసుకువచ్చి సహకరించాలని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కోరారు. పసుపుని పూర్తిగా ఎండబెట్టిన తర్వాతనే మార్కెట్ యార్డ్ కు తీసుకోవచ్చేలా పసుపు రైతులకు అవగాహన కల్పించేందుకు నిర్వహి ంచే ప్రచార యాత్రను ప్రారంభించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మంగళవారం నిజామాబాద్ నగరంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పసుపు రైతులకు అవగాహన ప్రచార యాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రచారయాత్రను జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడుతూ పసుపు రైతులకు అవగాహన కల్పించేందుకు ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో రైతులకు అవగాహన కల్పించేందుకు ఈ ప్రచార యాత్ర వాహనాలు బయలుదేరినట్లు తెలిపారు. పసుపు పండించే రైతులు పసుపుపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని కోరారు. నిజామాబాద్ మార్కెట్ యార్డులో పచ్చి పసుపు అమ్మకం నిషేదించడమైందన్నారు. పచ్చి పసుపు మార్కెట్ యార్డుకు తీసుకురావడం ద్వారా సరియైన మద్దతు ధర రాక రైతు నష్టపోయే అవకాశం ఉందన్నారు. పూర్తిస్థాయిలో సుమారు 15రోజులు ఆరబెట్టిన తర్వాత పసుపుని మార్కెట్ యార్డ్ కు తీసుకురావడంతో రైతులు అధిక లాభం పొందే అవకాశం ఉందన్నారు.

పసుపు పండించే రైతులు సహకరించాలని కోరారు. జాతీయ స్థాయిలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి చాలా ప్రత్యేకత ఉందన్నారు. నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీకి గత పాలకుల హయాంలో పూర్తిస్థాయిలో పాలకవర్గం లేక పూర్తిగా నిర్వీర్యమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పూర్తి పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి చైర్మన్ ముప్పా గంగారెడ్డి ఆధ్వర్యంలో నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ది ఇందూర్ జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ చైర్మన్ బాదావత్ తారాచంద్ నాయక్, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కమల్ కిషోర్, మల్లేష్, మాస్టర్ శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, మునిపల్లి సాయి రెడ్డి, నరస గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అధికారులు, పాల్గొన్నారు.

అక్రమంగా నిల్వచేసిన 600బస్తాల రేషన్ బియ్యం పట్టుకున్న ఆర్బన్ పోలీసులు

- రాష్ట్రసరిహద్దు రవాణాపై నిఘా:సీఐ భానుప్రకాష్

ఖమ్మం, జనవరి 7 (నేటినిజం ప్రతినిధి) :ప్రజా పంపిణీ బియ్యంతో దందా చేస్తే క్రిమినల్ కేసు నమోదు చేస్తామని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ భానుప్రకాశ్ అన్నారు.ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ప్రాంతాలో అక్రమంగా పాత రైస్ మిల్లులో 600బస్తాల రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినట్లు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఖానాపురం హవేలి పోలీసుల ఆధ్వర్యంలో సోదాలు చేసి పట్టుకున్నారు.ఈ బియ్యం ఎక్కడి నుంచి సేకరించి ఎక్కడికి తీసుకెళ్తున్నారు. ఎవరు ఈ పనికి పురామయించారు అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారని, ప్రాథమికంగా షేక్ నజీర్ 28సం,, అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు తీసుకోవాలనే పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు పోలీసులు అధికారులు అక్రమ వ్యాపారులపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. అక్రమ వ్యాపారం చేస్తున్న నిర్వాహకులపై కేసు నమోదు చేయడంతో పాటు తరచూ నేరం చేస్తూ పట్టుబడితే పీడీయాక్ట్ కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ర్రాష్ట్ర సరిహద్దు రవాణాపై నిఘా పెట్టామని,తనిఖీలు ముమ్మరం చేశామని ఇలాంటి అక్రమార్కులపై కఠినంగా వ్యవహరిస్తామని వెల్లడించారు.

ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు

హైదరాబాద్ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: మాదాపూర్‌లోని గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. ఎన్నికల బాండ్ల కొనుగోలు వ్యవహారంలో ఏసీబీ మంగళవారం ఉదయం సోదాలు నిర్వహిస్తోంది. గ్రీన్ కో తోపాటు అనుబంధ సంస్థ 'ఏస్ నెక్ట్స్‌జెన్'లోనూ సోదాలు చేస్తున్నారు. గ్రీన్‌కో అనుబంధ సంస్థల నుంచి బీఆర్ఎస్ కు ఎన్నికల బాండ్లు ఇచ్చినట్లు గుర్తించిన అధికారులు.. రూ.41 కోట్ల ఎన్నికల బాండ్ల కొనుగోలుపై ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం గ్రీన్ కో కార్యాలయంలో ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి.ఇక, ఏపీ, పలిలీపట్నంలోని కార్యాలయానికి ముగ్గురు తెలంగాణ ఎసిబి అధికారులు వెళ్లినట్లు సమాచారం. కాగా, ఫార్ములా ఈ రేసులో అవినీతి జరిగినట్లు గుర్తించిన ప్రభుత్వం.. విచారణకు ఆదేశించిన నేపథ్యంలో ఇప్పటికే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫార్ములా ఈ రేసింగ్ లో గ్రీన్ కో కూడా భాగస్వామ్యం కావడంతో.. ఆ సంస్థ కార్యాలయాల్లో ఎసిబి సోదాలు చేస్తోంది.

ఆరోగ్య శ్రీ పెండింగ్ బకాయిలు చెల్లించాలి

-ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

విజయవాడ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: పేదవాడి ఆరోగ్యానికి భరోసా ఆరోగ్య శ్రీ...దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి మానస పుత్రిక ఈ పథకం అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ప్రాణాలు తీసే జబ్బు వచ్చినా ఆదుకునే సంజీవని లాంటి ఆరోగ్య శ్రీ పథకాన్ని.. కూటమి సర్కార్ అనారోగ్యశ్రీగా మార్చిందని ఆరోపించారు. ఈ మేరకు ట్విట్టర్(ఎక్స్) వేదికగా షర్మిల ట్వీట్ చేశారు. రూ.3వేల కోట్లు బకాయిలు చెల్లించకుండా, వైద్యసేవలు నిలిచే దాకా చూడటమంటే ఈ పథకాన్ని నిర్వీర్యం చేసే కుట్రనే అని వైఎస్ షర్మిల విమర్శించారు.ఆరోగ్య శ్రీ పథకానికి మంగళం పాడి.. ప్రజల ఆరోగ్యంతో కూటమి ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని చెప్పారు. ఆరోగ్యానికి పెద్దపీట అంటూనే కోతలు ఎందుకు విధిస్తున్నారని ప్రశ్నించారు. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేస్తూ.. వదిలించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య శ్రీని ఏపీలో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకానికి బకాయిలను జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిందని..వాటిని చెల్లించే బాధ్యత కూటమి ప్రభుత్వంపైనే ఉందని చెప్పారు. వెంటనే ఆస్పత్రుల యాజమాన్యాలను చర్చలకు పిలవాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలు రూ.3వేల కోట్లు తక్షణం విడుదల చేయాలని కోరారు. ఆరోగ్యశ్రీ సేవలను వెంటనే పునరుద్ధరించి, పథకానికి ఏ లోటూ రాకుండా చూడాలని వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు.

గ్లోబల్ మహా కుంభ్ 2025

న్యూఢిల్లీ, జనవరి 7:మహా కుంభానికి కేంద్రమైన ప్రయాగ్‌రాజ్ చరిత్ర మరియు ఆధ్యాత్మికతతో నిండిన నగరం. పుణ్యక్షేత్రంగా నగరం యొక్క ప్రాముఖ్యత, సముచితంగా 'తీర్థరాజ్' లేదా తీర్థయాత్రల రాజు అని పేరు పెట్టబడింది, పురాతన గ్రంథాలు మరియు యాత్రా కథనాలలో చక్కగా సమోదు చేయబడింది. 7వ శతాబ్దంలో భారతదేశాన్ని సందర్శించిన చైనీస్ యాత్రికుడు జువాన్‌జాంగ్, ప్రయాగ్ రాజ్‌ను అపారమైన ప్రకృతి సౌందర్యం, శ్రేయస్సు మరియు సాంస్కృతిక లోతు కలిగిన ప్రాంతంగా అభివర్ణించాడు. త్రివేణి సంగమం మరియు అక్కడ నిర్వహించే ఆచారాల గురించి అతని పరిశీలనలు మహా కుంభం యొక్క ఆధ్యాత్మిక ఉత్సాహంతో ప్రతిధ్వనిస్తాయి.

జువాన్‌జాంగ్ రచనలు త్రివేణి సంగమాన్ని విశ్వాసం మరియు సమాజం యొక్క సమావేశ కేంద్రంగా హైలైట్ చేస్తాయి.

ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన గొప్ప ఉత్సవాలు, పాలకులు మరియు సంపన్న వ్యాపారులతో సహా 5,00,000 మందికి పైగా ప్రజలు హాజరయ్యారు, వారు పవిత్ర జలాల్లో స్నానం చేసి ఉదారంగా విరాళాలు ఇచ్చారు

. ఈ సంప్రదాయం అభివృద్ధి చెందుతూనే ఉంది, లక్షలాది మంది సంగంలో తమ ఆత్మలను శుద్ధి చేసుకోవడానికి మరియు కాలానికి మించిన పురాతన ఆచారంలో పాల్గొంటారు.మహా కుంభ్ 2025 కేవలం మతపరమైన కార్యక్రమం కాదు; ఇది భారతదేశానికి సాంస్కృతిక రాయ బారి. ఈవెంట్‌ను "బ్రాండ్ యుపి" దృష్టితో సమలేఖనం చేయడం ద్వారా, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి, సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహించడానికి మరి యు స్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్స హించడానికి దాని వారస త్వాన్ని ఉపయోగించుకుంటుంది.

అంతర్జాతీయ ఉత్సవా ల సందర్భంగా పర్యాటకం మరియు ఆతిథ్య రంగా లలో కీలక మైన వాటాదారు లతో చర్చలు మహా కుంభ్ చుట్టూ నిశ్చి తార్థం యొక్క ప్రపంచ పర్యావరణ వ్యవస్థను సృష్టిం చే లక్ష్యంతో ఉన్నాయి.

ఈ చురుకైన విధానం ఉత్తరప్రదేశ్‌ను మరియు మరి ంతగా, ఆధ్యాత్మికత మరియు ఆవిష్కరణల భూమిగా భారతదేశం యొక్క ఖ్యాతిని పెంపొం దిస్తుందని, యాత్రి కులు మరియు పెట్టుబడిదారులను దాని అభివృద్ధి కథలో పాల్గొనమని ఆహ్వానిస్తుంది.

గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం 'స్వనీతి' ఒప్పందం

-మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎంఓయూ

అమరావతి, జనవరి 7: రాష్ట్రంలో గ్రీన్ స్కిల్లింగ్ అభివృద్ధి కోసం స్వనీతి ఇనిషియేటివ్ సంస్థతో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ (ఏపీఎస్ఎస్‌డీసీ) కీలక ఒప్పందం చేసుకుంది. ఉండవల్లి నివాసంలో రాష్ట్ర మానవవనరులు, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో నేడు ఎంఓయూ కుదిరింది.

ప్రముఖ సామాజిక సంస్థ అయిన స్వనీతి ఇనిషియేటివ్ రాష్ట్రంలో పౌరసేవలను మెరుగుపరిచి, అట్టడుగువర్గాల అభివృద్ధికి అవసరమైన విధానాల రూపకల్పన చేస్తుంది. పరిశోధన, డేటా, పబ్లిక్ సర్వీస్ డెలివరీలో అనుభవం కలిగిన స్వనీతి ఇనియేటివ్ సంస్థ సమాజంలో వెనుకబాటుకు గురైన వారి జీవితాల్లో మార్పు కోసం కృషి చేస్తోంది. స్కిల్లింగ్‌కు సంబంధించి స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌కు పూర్తిస్థాయి మద్దతు ఇస్తుంది. కీలకమైన రంగాలు, పరిశ్రమలను గుర్తించి, స్థిరమైన జాబ్ మార్కెట్‌ను ప్రోత్సహించడంపై దృష్టి సారిస్తుంది.

ఈ కార్యక్రమంలో స్వనీతి ఇనిషియేటివ్ ట్రస్టీ ఉమా భట్టాచార్య, స్టేట్ కన్సల్టెంట్ శివప్రసాద్, అసోసియేట్ తేజ సరియం, పాఠశాల విద్య, స్కిల్ డెవలప్ మెంట్ కార్యదర్శి కోన శశిధర్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎండీ గణేశ్ కుమార్, స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దినేశ్ కుమార్ పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌తో 23మంది బాలికలకు అస్వస్థత

-13మంది ఆస్పత్రిపాలు

-ప్రాణాపయం లేదన్న వైద్యులు

కరీంనగర్, జనవరి 7: కరీంనగర్ పట్టణం శర్మానగర్ లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో 23 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. ఇందులో 13మంది ఆస్పత్రిపాలయ్యారు. ఈ ఘటన జరిగిన పాఠశాలను అదనపు కలెక్టర్ ప్రవుల్ దేశాయి పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు. పాఠశాలను పరిశుభ్రతగా ఉంచాలని ఆదేశించారు.

గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి క్యాబేజీ కూరతో భోజనం చేశారు. అర్ధరాత్రి వేళ విద్యార్థులు వాంతులు చేసుకున్నారు. దీంతో ఆందోళన చెందిన సిబ్బంది ఫుడ్‌పాయిజన్ జరిగి ఉంటుందని అంచనా వేసి బాలికలను ఆస్పత్రిలో చేర్పించారు. వది మంది విద్యార్థులకు మాత్రలు ఇచ్చి పంపించేశారు. మిగిలిన 13మందికి కరీంనగర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య సేవలు అందిస్తున్నారు. ఎవరికి ప్రాణాపాయ పరిస్థితి లేదని ఆస్పత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి చెప్పడంతో పాఠశాల సిబ్బంది, బాలికల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో త్వరలోనే పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు

-పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: విశాఖపట్నం, తిరుపతి నగరాల్లో త్వరలోనే పర్యాటక పెట్టుబడిదారుల సదస్సు నిర్వహించనున్నట్లు ఏపీ పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం లో పర్యాటక శాఖ ఉన్నతాధికారులతో మంత్రి దుర్గేశ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల విజయవాడ వివంత హోటల్‌లో నిర్వహించిన ఇన్వెస్టర్ల సమ్మిట్ చర్చకు వచ్చింది. దీంతో ఆ సమ్మిట్‌లో వచ్చిన ప్రతిపాదనలపై అధికారులతో మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. ప్రతిపాదనల సాధ్యాసాధ్యాలను పరిశీలించి త్వరగా వాటిని పట్టాలెక్కించాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు.అలాగే పర్యాటక ప్రాంతాల్లో అభివృద్ధి పనుల ప్రగతిపైనా మంత్రి సమీక్షించారు. పనులకు సంబంధించిన పలు వివరాలను అధికారులను అడిగి ఆయన తెలుసుకున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే ఆయా పర్యాటక ప్రాంతాల్లో పర్యటిస్తానని, తానే స్వయంగా పర్యాటకాభివృద్ధి పనులు పర్యవేక్షిస్తానని మంత్రి చెప్పారు. రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు విశేష ప్రాచుర్యం కల్పించాలని మంత్రి ఆదేశించారు.ఏపీలో ఉన్న అద్భుతమైన పర్యాటక ప్రాంతాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తే పెద్దఎత్తున వాటిని సందర్శించే అవకాశం ఉందని మంత్రి చెప్పారు. తద్వారా పర్యాటకశాఖకు ఆదాయం సమకూరుతుందని తెలిపారు. అలాగే ప్రజలకు కూడా మన చరిత్ర గురించే తెలిసే అవకాశం ఉంటుందని దుర్గేశ్ చెప్పుకొచ్చారు. అనంతరం మంత్రి దుర్గేశ్‌తో హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజీత్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురూ సినిమాటోగ్రఫీ శాఖపై విస్తృతంగా చర్చించారు.

మానవత్వం చాటుకున్న శేరిలింగంపల్లి సుదర్శన్ నగర్ వాసులు

హైదరాబాద్ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాలనీ లో వాచ్ మెన్ గా పని చేస్తున్న చక్రపాణి కొద్ది రోజుల క్రితం ప్రమాదావశాత్తు మూడవ ఫ్లోర్ నుంచి క్రింద పడి, అతని వెన్నెముక మరియు కాలు విరిగినది. అతని చికిత్స నిమిత్తం సంఘమిత్ర సొసైటీ సుదర్శన్ నగర్ గౌరవ దాతల సహాయంతో ?52050/- ఆర్థిక సహాయాన్ని అందచేసింది. తక్షణ సహాయంతో మానవత్వం చాటుకున్న సుదర్శన్ నగర్ దాతలకు బాధితుని కుటుంబం పేరుపేరునా ధన్యవాదములు తెలిపింది. అడిగినదే తడవుగా తక్షణమే స్పందించి ఒక్క రోజులోనే మొత్తం ఆర్థిక సహాయం అంద చేసిన కాలనీ వాసులకు సెక్రటరి డాక్టర్ బంగారు శ్రీనివాస్ సంఘమిత్ర వెల్ఫేర్ సొసైటీ తరపున హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

ప్రజలకు అండగా నిలబడుతున్న బీఆర్ఎస్ నేతలపై కక్షపూరిత చర్యలు- ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 7:కాంగ్రెస్ సర్కార్ మోసాలపై పోరాడుతూ.. ప్రజలకు అండగా నిలబడుతున్న బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరిత చర్యలకు పాల్పడుతున్నాడని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడుతూ రేవంత్ రెడ్డి రాక్షసానందం పొందుతున్నాడని, ఈ ఆనందాలు కొన్ని క్షణాలే ఉంటాయని ఆయన పేర్కొన్నారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను పక్కదారి పట్టించడానికి, వీటిపై రైతుల్లో, ప్రజల్లో చర్చకు రానివ్వకుండా.. కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా పెట్టిన చెత్త కేసు ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసు. కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ఎండగడుతూ.. రైతాంగాన్ని మేల్కొలిపుతున్న కేటీఆర్‌పై రేవంత్ రెడ్డి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడు. కేటీఆర్‌పై పెట్టిన కేసు విషయంలో చట్టపరంగా మాకున్న అవకాశాలను వినియోగించుకుంటున్నాం. ఫార్ములా ఈ కార్ రేస్ కేసు విషయంలో ప్రభుత్వం చేస్తున్న ఆరోపణలు నిరాధారం అని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు.

కేటీఆర్ మీద నమోదు చేసిన కేసు అక్రమం అని ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చడంతో కాంగ్రెస్ నాయకులు సంతోషపడుతున్నారు. సంతోషపడడమే కాంగ్రెస్ ప్రభుత్వం పని. మేం రైతుబంధు ఇచ్చి సంబురాలు చేసుకున్నాం. మీరు కేసులతో సంబురాలు చేసుకుంటున్నారు. 24 గంటల కరెంట్, కోటిన్నర ఎకరాలకు నీళ్లు ఇచ్చి, మంచినీళ్లు ఇచ్చి అన్ని వర్గాలతో సంబురాలు నిర్వహించాం. వ్యవసాయ రంగంతో పాటు అనేక రంగాలను అగ్రభాగాన నిలిపాం. ఈ రాష్ట్రం తలెత్తుకునే విధంగా కేసీఆర్ నాయకత్వంతో తెలంగాణను తయారు చేశామని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

రేవంత్ రెడ్డి, ఆయన అనుచరులు మా నేతలు ఎవరైతే దుర్మార్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలబడుతున్నారో.. వాళ్లపైన కేసులు పెట్టి సంబురాలు చేసుకుని రాక్షసానందం పొందుతున్నారు. ఈ ఆనందాలు కొన్ని క్షణాలే ఉంటాయి. తప్పకుండా న్యాయమే గెలుస్తుంది.. అందులో సందేహం లేదు. లీగల్‌గా ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూనే.. మరోవైపు ప్రజాక్షేత్రంలో దోషులుగా నిలబెట్టి.. ప్రజల చేతనే శిక్ష వేయిస్తాం. ఈ కేసులో రేవంత్ రెడ్డినే తప్పకుండా శిక్షకు గురవుతాడు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. మీరు చేస్తున్న కుట్రలు సాగవు. అంతిమంగా న్యాయమే గెలుస్తది.. ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ నిర్దోషిగా, కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారు అని జగదీశ్ రెడ్డి తెలిపారు.

సంక్రాంతి బంపర్ ఆఫర్ - రిజర్వేషన్ చేసుకుంటే 10 శాతం రాయితీ

అమరావతి, డిసెంబర్ 6: సంక్రాంతి పండుగ సందర్భంగా ఏపీలో సొంత ఊర్లకు వెళ్లే ప్రయాణికులకు ఏపీఎస్ఆర్టీసీ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆర్టీసీ బస్సులో ఒకేసారి రెండువైపులా టికెట్ బుక్ చేసుకునే వారికి 10 శాతం రాయితీని కల్పిస్తున్నట్లు ప్రకటించింది. ప్రత్యేక బస్సుల్లోనూ సాధారణ ఛార్జీలే ఉంటాయని స్పష్టం చేసింది.

సంక్రాంతి పండుగ దృష్ట్యా 7,200 అదనపు బస్సులను తెలంగాణ , ఇతర రాష్ట్రాలకు నడపాలని సంస్థ నిర్ణయించిందని ఆర్టీసీ ఎండీ మంగళవారం వెల్లడించారు. ఈనెల 8 నుంచి 13వ తేదీ వరకు అదనపు బస్సులను నడపనున్నట్లు తెలిపారు. హైదరాబాద్ నుంచి పలుచోట్లకు 2,153, బెంగళూరు నుంచి పలు చోట్లకు 375 బస్సులు, విజయవాడ నుంచి 300 బస్సులను నడుపనున్నామని వివరించారు. తిరుగు ప్రయాణాలకు ఈనెల 16 నుంచి 20 వరకు 3200 ప్రత్యేక బస్సులు అన్ని ప్రాంతాలకు నడుపుతున్నట్లు స్పష్టం చేశారు. ప్రత్యేక బస్సుల్లో ముందస్తు టికెట్ బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేస్తున్నామని ఎండీ తెలిపారు.

ఎన్ హెచ్ ఆర్ - డబ్ల్యూ & సి పి సి ఆధ్వర్యంలో బుక్స్ మరియు పండ్లు పంపిణి

హైదరాబాద్ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); లోని కొత్తపేట సరూర్ నగర్ లో గల అనాధ విద్యార్థుల వసతి గృహాన్ని జాతీయ మానవ హక్కులు – మహిళా మరియు శిశు సంరక్షణ సమితి సభ్యులు సందర్శించి అక్కడ ఉన్న విద్యార్థులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుకున్నారు. అనంతరం వారికి పుస్తకాలు మరియు పండ్లు పంపిణి చేశారు. విద్యార్థులే ఒక టీమ్ గా ఏర్పడి వసతి గృహాన్ని మెయింటైన్ చెయ్యడం చూసి ఒకింత ఆశ్చర్యానికి గురయ్యామని తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ. తల్లిదండ్రులు లేని వారు మాత్రమే ఆనాధలు కారని మంచి మనసు ఒకింత పరులకు సహాయపడనివారే నిజమైన అనాధలని తెలిపారు. భవిష్యత్తులో వారికి ఎలాంటి సహాయం కావాలన్న సంస్థ వారికి అండగా ఉంటుందని తెలిపారు. గత అయిదు సంవత్సరాలనుండి సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం జరుతుందని భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.

సంస్థ జాతీయ కార్యదర్శి గూడెపు మాధవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షురాలు అనంతుల పద్మావతి, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుజీత్ గాంధీ, రాష్ట్ర అధ్యక్షుడు కోదండ మురళీధర్ ప్రసాద్, గిరి రాష్ట్ర మహిళా విభాగం సభ్యులు మేఘన, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

సతీసమేతంగా ఆమ్‌ఆద్మీ పార్టీలోకి బీఎస్పీ నేత

న్యూఢిల్లీ, జనవరి 7:దేశ రాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడటంతో వివిధ పార్టీల్లో చేరికలు, రాజీనామాలు జోరందుకున్నాయి. తాజాగా ఢిల్లీకి చెందిన బీఎస్పీ నేత మదన్ మోహన్ తన భార్య సుధేశ్వతితో సహా అధికార ఆమ్ ఆద్మీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ సమక్షంలో వారు ఆ పార్టీలో చేరారు. సంజయ్ సింగ్ వారికి స్వయంగా పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా మదన్ మోహన్ దంపతులు సంజయ్ సింగ్‌కు పుష్పగుచ్చం ఇచ్చారు. కాగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. ఫిబ్రవరి 5న ఢిల్లీ అంతటా ఒకే విడతలో పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. మంగళవారం భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ప్రెస్‌మీట్ పెట్టి ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు.

తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్.

సంగారెడ్డి, జనవరి 7: (నేటినిజం ప్రతినిధి):తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సంగారెడ్డి జిల్లా నూతన సంవత్సర క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ గారు మాట్లాడుతూ, గెజిటెడ్ అధికారులు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గెజిటెడ్ అధికారులను కోరారు.

ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు, డా''వైద్యనాథ్, డా"సంతోష్ కుమార్, సహాధ్యక్షులు బలరాం, ఉపాధ్యక్షులు శ్రీవాణి, పర్వతాలు, సాయిబాబా, ఐనేష్ మరియు సహాయ కార్యదర్శి రాజారెడ్డి, పబ్లిసిటీ కార్యదర్శి సురేష్, ఈసీ మెంబర్లు హలావత్ అంజ్య, వినయ్ కుమార్, తదితర సంఘ నాయకులు మరియు జిల్లా అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మా ఊరు.. మీ ఊరు అని విడదీయడం పద్ధతి కాదు. : చంద్రబాబు

అమరావతి, జనవరి 7:అతను మా ఊరు వాడు అని ఒక నాయకుడు అనగానే చంద్రబాబు వద్ద చెప్పగానే.. మా ఊరు.. మీ ఊరు అని విడదీయడం పద్ధతి కాదు.. మీరు ఇలా ఓవర్ యాక్షన్ చేయడం వల్లే కుప్పం నియోజకవర్గంను చెడ్డగొట్టారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కుప్పం తెదేపా కార్యాలయంలో జననాయకుడు కార్యక్రమం ప్రారంభోత్సవ సమయంలో హెల్ప్ డెస్క్ సిబ్బంది మా ఊరు అమ్మాయి అని చంద్రబాబుకు రూరల్ మండల పార్టీ అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పరిచయం చేయగానే ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇలా మా ఊరు మీ ఊరు అనే విధానం వదలియండి.

ఆమె కార్యాలయ సిబ్బంది, ప్రజలందరికీ ఆమె సేవ చేసేందుకు పనిచేస్తుంది. ఆలా కాదు అంటే మీరు కూడా పార్టీ కార్యాలయానికి అనుమతి వుండదు. మీకు బాగా అలవాటు అయ్యింది.. మీరే అన్ని చేయాలి.. ఎవ్వరిని ప్రోత్సాహించకుండా ఇవ్వకుండా ఇష్టానుసారంగా చేస్తూ కుప్పం నియోజకవర్గాన్ని చెడ్డగొట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు అనే వారు స్వలాభం కోసం కాకుండా ప్రజలకు స్వచ్ఛమైన సేవ చేసేందుకు సంసిద్ధంగా ఉన్నవారే ముందుకు రావాలని తెలిపారు. జన నాయకుడు కార్యక్రమం కోసం పార్టీ కార్యాలయంకు వచ్చే వారందరికీ గౌరవం ఇచ్చి వారి సమస్యను సావధానంగా వినడంతో పాటు వారు ఇచ్చే అర్జీకి రసీదు ఇవ్వాలని తెలిపారు.

జననాయకుడు పేరుతో తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణ నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ ద్వారా అర్జీదారుల నుండి సమస్యల అర్జీలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వీకరించారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత రెండోవసారి మూడు రోజుల కుప్పం పర్యటనలో భాగంగా మంగళవారం ఉదయం తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా సమస్యల ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి ఉదయం 9 గంటల నుంచి అర్జీదారుల అర్జీల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసి 25కౌంటర్ల ద్వారా 1090 మంది అర్జీలు వ్రాయించుకొన్నారు.

కుప్పం నియోజకవర్గంతో పాటుగా జిల్లా వ్యాప్తంగా 1090 మంది అర్జీదారుల వివిధ రకాల సమస్యలతో నేరుగా ముఖ్యమంత్రికి అందజేయాలని ఉద్దేశంతో పెద్దఎత్తున అర్జీదారుల రావడంతో ముఖ్యమంత్రి స్వయంగా అర్జీదారుల వద్దకు వచ్చి సమస్యల అర్జీలను స్వీకరిస్తూ వారు చెప్పే సమస్యలను వింటూ వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేయుటకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అర్జీదారులకు ముఖ్యమంత్రి చూచించారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 475 ప్రభుత్వ జూనియర్ కాలేజీల నందు గత 10సంవత్సరాల నుండి అతిథి(గెస్ట్) అధ్యాపక జూనియర్ లెక్చరర్లు గా 1072 మంది పని చేయుచున్న తాము నెల నెలా తగిన జీతం అందకపోయినా ఎప్పుడో ఏడాదికి ఒక సారి జీతం పొందుతున్నప్పటికీ, ఎటువంటి ఉద్యోగ భద్రత అంటే జనరల్ ట్రాన్స్ ఫర్లు జరిగినా, లేదా ఎటువంటి రెగ్యులర్ జూనియర్ లెక్చరర్ల నియామకాలు చేపట్టినప్పటికీ ఎటువంటి ఉద్యోగ భద్రత లేకపోయినా ఎన్నో కష్ట నష్టాలు, ఆర్థిక బాధలు ఓర్చుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో విద్యాబోధన చేస్తూ ప్రభుత్వ జూనియర్ కాలేజీల మనుగడలో తమ వంతు కృషి చేస్తూ ఉన్నామన్నారు. తమపై దయతో తమకు న్యాయం చేయాలని కోరుతూ జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల (అతిథి) అధ్యాపకుల బృందం ముఖ్యమంత్రికి అర్జీని అందజేశారు. అర్జీదారులకు జిల్లా యంత్రాగం ఎలాంటి ఇబ్బంది కలగకుండా త్రాగునీరు, మజ్జిగ, కుర్చీలు, అన్నిరకాల మౌలిక సదుపాయాల కల్పించారు.

ముఖ్య మంత్రి ముఖ్య కార్యదర్శి ప్రద్యుమ్న పి.ఎస్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్,ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీ కాంత్, అనంతపురం రేంజి డి ఐజి షిమేషి,జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు,కడ ప్రాజెక్టు డైరెక్టర్ వికాస్ మర్మత్, జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి,డిఎఫ్ ఓ.భరణి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, కుప్పం, చిత్తూరు ఆర్డీఓ లు శ్రీనివాస్ రాజు,శ్రీనివాసులు,డి ఆర్డీఏ పిడి శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలను ఓపికగా వినండి

–సానుభూతితో వ్యవహరించండి
–రాచకొండలో కొత్త సంవత్సర వేడుకల్లో
–సిబ్బందికి సీపీ సుధీర్‌బాబు దిశానిర్దేశం

హైదరాబాద్, జనవరి 7:వివిధ రకాల సమస్యలతో పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితులతో అధికారులు, సిబ్బంది సానుభూతితో వ్యవహరించాలని, వారి సమస్యను ఓపికగా విని స్నేహపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి రాచకొండ సీపీ సుధీర్‌బాబు సూచించారు. కొత్త సంవత్సరంలో రెట్టింపు ఉత్సాహంతో సిబ్బంది నూతనోత్సాహంతో పనిచేయాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నేరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో డీసీపీల నుంచి ఇన్‌స్పెక్టర్ స్థాయిలో అధికారుల వరకు, మినిస్టీరియల్ స్టాఫ్‌తో కలిసి సోమవారం నూతన సంవత్సరం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఉన్నతాధికారుల నుంచి కిందిస్థాయి వరకు అందరు నూతన క్రిమినల్ చట్టాల గూర్చి సంపూర్ణ పరిజ్ఞానం కల్గి ఉండాలని, నూతన చట్టాల అమలులలో ఎదురవుతున్న అవరోధాలను ఎప్పకటిప్పుడు ఉన్నతాధికారులకు తెలుపాలని వివరించారు. రాష్ట్రంలో త్వరలోనే స్థానిక సంస్థలు, పంచాయితీలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా వారి వారి పరిధిలో తగిన ముందస్తు జాగ్రత్తలు మొదలు పెట్టాని ఆదేశించారు. అనంతరం రాచకొండ కమిషనరేట్‌కు చెందిన అంబర్‌పేట్‌లోని కార్ హెడ్ క్వార్టర్స్‌లోను జరిగిన వేడుకలలో సీపీ సుధీర్‌బాబు పాల్గొన్నారు.

దర్పణ్‌తో.. ఆ పిల్లలకు విముక్తి

–ఆపరేషన్ స్మైల్ సమీక్షలో డీసీపీ సృజన కర్ణం

హైదరాబాద్, జనవరి 7: తప్పిపోయిన పిల్లలు, వివిధ కారణాలతో కుటుంబాల నుంచి విడిపోయిన పిల్లలను 'దర్పణ్' అనే ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌తో గుర్తించి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నామని మహిళా, శిశు సంరక్షణ విభాగం డీసీపీ సృజన కర్ణం తెలిపారు. సైబరాబాద్ కమిషనరేట్‌లోని సోమవారం నిర్వహించిన ఆపరేషన్-11 సమీక్షలో సృజన మాట్లాడుతూ ఈ ఏడాది జనవరి 1నుంచి 31వరకు నెలరోజులపాటు ఆపరేషన్ స్మైల్ నిర్వహిస్తున్నామన్నారు.

ఇందులో భాగంగా వెట్టిచాకిరీ చేస్తున్న బాలకార్మికులు, భిక్షాటన చేస్తున్న చిన్నారులు, ట్రాఫికింగ్‌కు గురైన పిల్లలను గుర్తిస్తున్నామన్నారు. అంతే కాకుండా తప్పిపోయిన పిల్లలను ముఖ గుర్తింపు సాఫ్ట్‌వేర్‌తో గుర్తించి వారి కుటుంబాలకు అప్పగిస్తున్నామని చెప్పారు. ఆపరేషన్ స్మైల్ కోసం కమిషనరేట్ పరిధిలో మొత్తం 11 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపామని ఒక్కో బృందంలో ఒక ఎస్ఐ స్థాయి అధికారితో పాటు ఒక మహిళా కానిస్టేబుల్, మరో ముగ్గురు కానిస్టేబుళ్లు ఉంటారని వివరించారు.

ఆపరేషన్ స్మైల్‌పై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టి, కుటుంబాలకు దూరమైన చిన్నారులను చేరదీసి, తిరిగి వారి కుటుంబాలకు అప్పజెప్పేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మహిళా, శిశు సంరక్షణ విభాగం ఏసీపీ వి.ప్రసన్నకుమార్, చైల్డ్‌వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి కె.నరేందర్‌రెడ్డి, బచ్‌పన్ బచావో ఆందోళన్ స్టేట్ కోఆర్డినేటర్ అందె వెంకటేశ్వర్లు, జిల్లా శిశు సంరక్షణ అధికారులు ఎండి.ఇంతియాజ్, రత్నం పాల్గొన్నారు

సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా..

–ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

హైదరాబాద్, జనవరి 7:ఉప్పల్‌ను సమస్యలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం కాప్రా డివిజన్ నీఎన్‌నగర్ కాలనీలో ఎమ్మెల్యే పాదయాత్ర చేశారు. కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలో రోడ్లు వేయించాలని, డ్రైనేజీ సమస్య తీర్చాలని, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను స్థానికులు కోరారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీలో అన్ని సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బైరి నవీన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఏఎస్‌రావునగర్ డివిజన్ టీఎన్ఐఐనీ కాలనీలో రూ.30లక్షలతో చేపట్టే కమ్యూనిటీ హాల్ మొదటి అంతస్తు నిర్మాణానికి స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీషా సోమశేఖర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు తదితరులు పాల్గొన్నారు.

గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుప్పట్లు,స్నాక్స్ పంపిణీ

ఖమ్మం, జనవరి 7 (నేటినిజం ప్రతినిధి) :కొణిజర్ల మండల పరిధిలోని తనికెళ్ళ గ్రామంలో మంగళవారం కొణిజర్ల ఎన్ఐజి.సూరజ్ చేతుల మీదుగా పిల్లలకు దుప్పట్లు,స్నాక్స్ పంపిణి చేశారు. గ్రేస్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో కొణిజర్ల మండలం పెద్దముసగాల హెచ్ఎం కృష్ణయ్య, పెద్దగోపతి హెచ్ఎం మార్క్ ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు, తనికెళ్ళ, అమ్మపాలెం ప్రాథమిక పాఠశాలల విద్యార్థినీ,విద్యార్థు లకు గ్రేస్ సర్వీసెస్ సొసైటీ ఖమ్మం వారి ఆధ్వర్యంలో దుప్పట్లు, ప్రతి విద్యార్థికి స్నాక్స్, టాయ్స్ పంపిణీ చేయడం జరిగింది. వారు ప్రతి సంవత్సరం ఇదే విధంగా పిల్లలకు దుప్పట్లు, స్నాక్స్, కాస్మోటిక్స్ ని పంపిణీ చేస్తున్నారు. కరోనా సమయంలో మండలం లో గల అన్ని గ్రామంలో నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టాలు, పెన్నులు, పెన్సిల్లు, స్కేల్ కూడా పంపిణీ చేశారు. మంగళవారం మొత్తం 1000మంది విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. సంస్థ బాధ్యులు వేణు మాట్లాడుతూ...విద్యార్థులందరు చక్కగా చదువుకోవాలని మీకు ఏ అవసరం ఉన్న గ్రేస్ సంస్థ మీవెన్నంటూ ఉంటుందని అన్నివేళల సహాయ సహకారాలు అందించడానికి తమ సంస్థ సిద్ధంగా ఉన్నదని ఆయన తెలిపారు. తమ సంస్థ ద్వారా భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమమునకు పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ కళాశాలల ప్రిన్సిపాల్ వేణు, ఉమేష్, నరసింహారావు లు, ప్రధానోపాధ్యాయులు శాంత కుమారి, కృష్ణయ్య, మార్క్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

దవాఖానలో మందుల కుంభకోణం.. ఎమ్మెల్యే తనిఖీల్లో బయటపడ్డ వైనం

నిజామాబాద్, జనవరి 7: నిరుపేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడానికి ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాలో రోగులు రాకున్నా వచ్చినట్టు వైద్య సేవలతో పాటు మందులు అందజేసినట్టు రికార్డులో నమోదు చేసిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. దవాఖానకు రోగులు రాకున్నా ఇతరుల పేర్లు తప్పుగా రికార్డులో నమోదు చేసి మందులు స్వాహా చేస్తున్న తతంగం ఎమ్మెల్యే ఆకస్మికంగా బస్తీ దవాఖాన తనిఖీ చేయడంతో వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. నిజామాబాద్ నగరంలోని 34వ డివిజన్ లోని మిర్చి కాంపౌండ్ లోని బస్తీ దవాఖానాను మంగళవారం అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూరనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా బస్తీ దవాఖానలోని రికార్డులో ఓపీ సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు. ప్రతిరోజు సుమారు 80మంది రోగులకు వైద్య సేవలు అందజేయడంతో పాటు మందులు అందజేసినట్టు రికార్డులు నమోదు చేశారు. రికార్డులో నమోదు చేసిన రోగులకు స్వయంగా ఎమ్మెల్యే ఫోన్ చేయగా మేము నిజామాబాద్ ప్రాంతా నికి చెందిన వారము కాదని చెప్పడంతో ఎమ్మెల్యే కంగుతిన్నారు. ఈ ఘటనపై బస్తీ దవాఖాన వైద్యురాలిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.రోగులు రాకుండా వచ్చినట్టు తప్పుగా రికార్డు నమోదు చేయడమే కాకుండా ఆసుపత్రికి వచ్చిన రోగులను పట్టించుకోక పోవడం ఏమిటి అని ప్రశ్నించారు. బస్తీ దవాఖానలో విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్వయంగా ఎమ్మెల్యే డీఎంహెచ్ఓ కు ఫోన్ లో ఆదేశించారు.

సంక్షేమం, అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

రాజన్న సిరిసిల్ల, జనవరి 7:(నేటినిజం ప్రతినిధి): వేములవాడ అర్బన్ మండలం అనువురనీ గ్రామంలో 33 లక్షల విలువ గల



33 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను, 8లక్షల 02 వేల విలువ గల 21 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం కాలంలోనే బిఆర్ఎస్ వారు 10 సంవత్సరాలలో చేయలేని పనులను చేసుకుంటూ ముందుకు పోతున్నావ ంన్నారు.

ప్రజా ప్రభుత్వంలో చేస్తున్న పనులను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు.

పది సంవత్సరాలు అధికారంలో ఉండి ముంపు గ్రామాల ప్రజలకు ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చ లేకపోయారని, మేము 4696 ముంపు గ్రామాల ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు కింద ఇస్తే మిగతావి ఎందుకు ఇయ్య లేదని అంటున్నారే మీ హయాంలో ఒక్క ఇల్లు కూడా ఎందుకు ఇవ్వలేక పోయారని ప్రశ్నించారు.

ఏటా 100 కోట్లు ఇస్తానని మీ నాయకుడు రాజన్నకే శఠగోపం పెట్టాడని గుర్తు చేశారు. రాజన్న ఆలయ విస్తరణ, రోడ్లు వెడల్పు, అన్నదాన సత్రం నిర్మాణం, ముంపు గ్రామాలకు ఇందిరమ్మ ఇల్లు వంటి కేటీఆర్ మెప్పు పొందాలని చూస్తున్నా రని మండిపడ్డారు.

మిగతా ప్రభుత్వం హయాంలో వారు రాజన్న కోడెలను వ్యాన్లలో కుక్కి పంపారని, రాజన్న కోడెలను రైతులకు ఇచ్చే సంస్కృతి తీసుకువ చ్చిందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని కొనియాడారు. రాజన్న సొమ్ము అనా పైసా కూడా వృధా కానివ్వనని,

మొన్నటి రోజున మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేటీఆర్ బిఆర్ఎస్ భవన్ కు ప్రభుత్వం ఎకరమిస్తే రెండు ఎకరాలు కబ్జా అయిందని చెప్పడం జరిగిందని అన్నారన్నారు.

బీఆరెస్ అనుచరులు ప్రైమ్ ట్రైన్ టైం లొకేషన్ లో కబ్జాలు చేశారని ఇదివరకే చెప్పడం జరిగిందని, మళ్లీ రోత పుట్టించే రాతలు రాస్తూ సమాధానం చెప్పలేదు అనడం మీకే చెల్లిందన్నారు.

ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఉ పయోగపడే కార్యక్రమాలు చేస్తే ఓర్వలేక వ్యక్తిగతంగా రాతలు రాస్తున్నారని తెలిపారు. బీఆరెస్ నాయకుల వాలకం చూస్తే ఆడలేక ఓడ మధ్యలో అనుచందన మారిందన్నారు.

కొదురుపాకలో ప్రజా సమస్యల పరిష్కారానికి దరఖాస్తులు ఇస్తే దానిపై కూడా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

ఒక బీసీ బిడ్డ ఎమ్మెల్యేగా గెలిచి ఎమ్మెల్యేకు దరఖాస్తులు ఇస్తే చూసి ఓర్వలేక పోతున్నారన్నారు.

సమస్యల పరిష్కారానికి దరఖాస్తు లు ఇస్తే తప్పేంటని వాళ్ళానించారు.

చిన్నప్పుడు ఆడుకున్న అమ్మమ్మ ఊర్లో ఒక బీసీ బిడ్డకు దరఖాస్తులు ఇస్తే చూసి కేటీఆర్ ఓర్వలేక పోతున్నారన్నారు.

వేము ప్రజలకు జవాబు దారితనంగా పనిచేస్తున్నామని, 1000 కోట్ల అభివృద్ధి ఎక్కడ అంటున్నారని, ఆనాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 700 కోట్లతో వివిధ పనులకు శంకుస్థాపన చేశారన్నారు. కావాలంటే శిలాఫలకాలను వెళ్లి చూసుకోవాలని సూచించారు.

శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులకు 325 కోట్లను ప్రభుత్వం కేటాయించడం జరిగిందని, ఇప్పట కైనా కొందరి మెప్పు పొందడానికి రాస్తున్న రోతలు పుట్టించే రాతలను మానుకోవాలన్నారు.

రాజకీయాలకతీతంగా మన ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నానని స్పష్టం చేశారు.

దొరగారు చేతిలో బందీ అయిన తెలంగాణ ఏడు లక్షల కోట్ల అప్పులోకి నెట్టారని, గతంలో సంవత్సరానికి 6000 కోట్ల వడ్డీ కడితే దొర గారి నిర్వాకం వల్ల నెలకు 6000 కోట్ల వడ్డీ కట్టే పరిస్థితి ఏర్పడ్డాయన్నారు.

అయినా కూడా సంక్షేమం అభివృద్ధి ఎక్కడ కూడా ఆపడం లేదని, ఇప్పటికే ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్లకు ఉచిత కరెంటు, గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం జరుగుతుందన్నారు.

రైతుల రైతు కూలీల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం పాటుపడు తుందని, రాష్ట్రంలో భూమిలేని సు మారు 15 లక్షల కూలీలకు 12000 ఇవ్వడం జరుగుతుందన్నారు.

అర్బన్ మండలంలో మొన్నటి రోజున 2 కోట్ల 60 లక్షల ఈజీఎస్ నిధులు కేటాయించడం జరిగిందని, ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వాడిగా ప్రజలందరికీ తోడుగా ఉ ండి వాటిని పరిష్కారాన్ని కృషి చేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లి కనకయ్య, గాలి పెల్లి స్వామి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్ పాయిజన్‌పై బండి సంజయ్ ఆరా

కరీంనగర్, జనవరి 07: కరీంనగర్ లోని శర్మనగర్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల విద్యాల యంలో ఫుడ్ పాయిజన్ పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరా తీశారు.

ఢిల్లీ నుండి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ఫోన్ చేసి ఫుడ్ పాయిజన్ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

క్యాబేజీ కూర తినడంవల్ల విద్యార్థులు స్వల్ప అస్వస్థతకు గురయ్యారని కలెక్టర్ బండి సంజయ్ కి తెలిపారు.

ప్రస్తుతం విద్యార్థులంతా క్షేమంగా ఉన్నారని, ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ అయ్యారని పేర్కొన్నారు.

గురుకులాలు, హాస్టళ్లలో భోజనం విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని బండి సంజయ్ కోరారు.

శుభ్రత, నాణ్యత విషయంలో రాజీపడొద్దని సూచించారు.

బండి సంజయ్ ఆదేశాల మేరకు విద్యార్థులను పరామర్శించేందుకు బీజేపీ జిల్లా నేతలు బయలుదేరి వెళ్లారు.

విద్యార్థులలో జ్ఞాన తృష్ణను పెంపొందించడానికి పుస్తకం దోహదం

-ప్రముఖ సాహితీ వేత్త బడుగు శ్రీరాములు

-గ్రంథాలయమునకు పుస్తకాల వితరణ

చౌటుప్పల జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్); అంతర్జాతీయ ప్రోగ్రామర్స్ దినోత్సవ సందర్భంగా చౌటుప్పల మండల కేంద్రంలోని శ్రీ

పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌం డేషన్ వారు సంస్థాన్ నారాయణపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రంథాలయమునకు ఈరోజు సుమారుగా 250 వ్యక్తిత్వ వికాస పుస్తకాలు వివేకానంద సాహిత్యం నీతి కథలు పుస్తకాలు ఫౌండేషన్ చైర్పర్సన్ పాలకుర్ల మురళి గౌడ్ ప్రముఖ సాహితీ వేత్త బడుగు శ్రీరాములు మరియు సమాచార హక్కు రక్షణ చట్టం 2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ల చేతుల మీదుగా పాఠశాల ప్రధానాచార్యులు ఉష గారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా బడుగు శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులలో జ్ఞాన తృష్ణను పెంపొందించడానికి పుస్తకం ఉపయోగపడునని పేర్కొన్నారు జ్ఞాన విజ్ఞానాన్ని పెంపొందించడానికి నిరంతర పుస్తక పఠనం అవసరమని తెలిపారు. చదువుల నందు అత్యంత ప్రతిభను ప్రదర్శించిన విద్యార్థినిలకు నగదు పారితోషికం ఇవ్వనున్నట్లు మురళి గౌడ్ మరియు దబ్బటి శేఖర్ విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినిలు ఆసక్తిగా పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకునేందుకు వికాస్ నీతి

-యాప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి

-త్వరలోనే టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులోకి తెస్తామని వెల్లడి

హైదరాబాద్, జనవరి 7:ప్రజల సమస్యలు పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు 'వికాస్ నీతి' యాప్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 'వికాస్ నీతి' యాప్ ద్వారా ప్రజలు తమ సమస్యలు నేరుగా తెలియజేయవచ్చన్నారు. యాప్ ద్వారా వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోకి తీసుకుని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించడానికి కృషి చేస్తామన్నారు.

కొత్త టెక్నాలజీతో ప్రజల వద్దకు యాప్ ద్వారా నేరుగా వెళ్తున్నామని, ప్రజల ఇంటి వద్దే సేవలు అందించేందుకు ఇదో ప్రయత్నమని అన్నారు. త్వరలో టోల్ ఫ్రీ నంబర్‌ను అందుబాటులో పెడతామని చెప్పారు. ప్రస్తుతం ప్రజలు దరఖాస్తు ద్వారా సమస్యలు తెలియజేస్తున్నారని, వారికి ఇబ్బంది కాకుండా ఇంటి నుంచి నేరుగా యాప్ ద్వారా తెలపడం వల్ల వారికి సౌకర్యాంగా ఉంటుందని, సమస్యను పరిష్కరించిన తర్వాత వారికి నేరుగా యాప్ ద్వారా తెలియజేస్తామని తెలిపారు.

రైల్వే చక్ర బంధంలో నుంచి మల్కాజిగిరి నియోజకవర్గంలోని ప్రజలకు విముక్తి కల్పించడానికి త్వరలో వాజ్‌పేయినగర్, గౌతంనగర్, బొల్లారం, తుర్కపల్లిల్లో ఆర్‌యూబీలను నిర్మించేందుకు ప్రభుత్వంతో పాటు రైల్వే శాఖ అనుమతులు మంజూరు చేసిందని ఎమ్మెల్యే అన్నారు. మొదట్లో వాజ్‌పేయినగర్ వద్ద ఆర్‌యూబీని నిర్మించడానికి వేసిన ప్లాన్ వల్ల దాదాపు వందకు పైగా ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లకు నష్టం జరుగుతుందని గుర్తించామని అన్నారు. ఇండ్లు, అపార్టుమెంట్లకు నష్టం కాకుండా ప్లాన్‌ను మార్చడం వల్ల ఆరు ఇండ్లపై మాత్రమే ప్రభావం పడుతుందన్నారు.

నిబంధనలను తుంగలోతొక్కి అడ్డగోలుగా భవనాలు నిర్మిస్తున్నారని, అధికారుల ప్రమేయంతో జరుగుతున్నట్లు గుర్తించామని, ప్రజలకు వాస్తవాలు త్వరలో తెలుస్తాయన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం రూ.10కోట్లు మంజూరు చేశారని, వాటిని జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా ఖర్చు చేయాలనడం వల్ల కొత్త సమస్యలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎమ్మెల్యే ద్వారా అభివృద్ధి పనులు చేస్తే ఫలితాలుంటాయని, తమకు నచ్చినవారితో అభివృద్ధి పనులు చేపడితే ప్రజాధనం వృథా అవుతుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, సునీతా రాయు యాదవ్, శాంతిశ్రీనివాస్‌రెడ్డి, సబితాకిశోర్, మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల బంధు నిధుల కోతపై బీఆరెస్ శ్రేణుల నిరసన

రాజన్న సిరిసిల్ల, జనవరి 7:(నేటినిజం ప్రతినిధి): రైతులకు ఇవ్వాల్సిన రైతు బంధు నిధులలో కోత విధించిన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక వైఖరిని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు.

వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బీఆర్ఎస్ పార్టీ పట్టణ రూరల్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా, అర్థనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆరెస్ సీనియర్

నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కౌన్సిలర్లు నిమ్మశెట్టి విజయ్, రూరల్ మండల అధ్యక్షుడు గోస్కుల రవిలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్నప్పటికీ రైతులను మోసం చేస్తూ కాలం వెలదీస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సందర్భంగా అధికారం కోసం అసత్య ప్రకటనలు, అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం చేజిక్కించుకుని ఇచ్చిన హామీలను విస్మరించారన్నారు. రైతు భరోసా ప్రతి ఎకరానికి 15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతన్నల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని రైతు సమాజానికి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయని యెడల రాష్ట్రవ్యాప్త ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోలి మహేష్, నరాల శేఖర్,సెస్ మాజీ డైరెక్టర్ రామతీర్థపు రాజు,గడ్డం హనుమాన్లు, బాల్రెడ్డి అంజని కుమార్ కటక మల్లేశం శ్రీకాంత్ గౌడ్, తిరుపతి, శ్రీనివాస్ రెడ్డి, అంజద్ పాషా,పసుల అంజి ,పిట్టల వెంకటేష్ యామ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా రుద్రపాల్ కుమ్మరి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ..

హైదరాబాద్ జనవరి 7 (ఎక్స్ ప్రెస్ న్యూస్) ;దమ్మాయిగూడ రుద్రపాల్ కుమ్మరి సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అంగరంగ వైభవంగా సంఘ పెద్దల ఆధ్వర్యంలో స్థానిక కౌన్సిలర్ల సమక్షంలో వైభవోపేత,..ఒంగా సంఘ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథుల ంగా దమ్మాయిగూడ కౌన్సిలర్లు రామరం శ్రీహరి గౌడ్ వసుపతి రమేష్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఆర్ వీరేశం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు చంద్రయ్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శ్రీనివాస్, బాలానగర్ బోయిన్పల్లి కోశాధికారి అశోక్, నేటితరం దినపత్రిక చీఫ్ ఎడిటర్ బొమ్మ అమరేందర్లు సంఘ పెద్దలు ముఖ్య అతిథులుగా విచ్చేసి క్యాలెండ ర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా రామరం శ్రీహరి గౌడ్ వసుపతి రమేష్ గౌడ్ లు మాట్లాడుతూ. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రుద్రపాల కుమ్మరి సంక్షేమ సంఘం, మేడ్చల్ జిల్లాలోనే కుమ్మరి సంఘానికి ఆదర్శంగా, పనిచేస్తూ సంఘ సభ్యుల సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘమని వారు సంఘానికి చేస్తున్న సేవలను కొనియాడారు, సంఘ సభ్యులంతా ఐక్యంగా ఉండి సంఘంలోని సభ్యులందరికీ, బంగారం పంచడం అభినందనీయమన్నారు, సంఘ సంక్షేమానికి పాటుపడుతున్న సంఘం అధ్యక్షులు లక్ష్మణ్, లింగం రమేష్ లను సంఘ సభ్యులను వారు అభినందించారు, కుమ్మరి సంఘనీ స్థల సేకరణకు భవన నిర్మాణానికి తలవంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వీరేశం జిల్లా అధ్యక్షులు చంద్రయ్యలు మాట్లాడుతూ. కుమ్మరి సంఘ సభ్యులంతా ఐక్యంగా ఉంటేనే మన సమస్యలు పరిష్కారం అవుతాయని సంఘ సభ్యులంతా ఒకే సంఘం కింద పని చేస్తే ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు రాష్ట్ర కమిటీ అందించే పలు పథకాలు కూడా సంఘ సభ్యులకు అందుతాయని వారు పేర్కొన్నారు, సంఘ సంక్షేమం కోసం పాటుపడుతున్న సంఘ సభ్యులను ఈ సందర్భంగా వారు అభినందించారు. సంఘ సంక్షేమం కోసం రాష్ట్రవ్యా ప్తంగా కుమ్మరి సంఘనీ ఒకే గొడుగు కింద తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నా మని వారు పేర్కొన్నారు. సంక్షేమ సంఘానికి శ్రీశైలంలో అన్న సత్రం కూడా ఏర్పాటు చేశామని ప్రతి దైవ క్షేత్రంలో కూడా మన కుమ్మరి సంఘ సత్రాలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రపాల ధమ్మాయి గూడ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పి కృష్ణమూర్తి ఎం నర్సింగ్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పి సాయి బాబా డీజే దేవేం దర్ బి జయమ్మ జాయింట్ సెక్రెటరీ ఎం ప్రవీణ్, ఆర్ అజయ్, పి నరేష్ తో పాటు పెద్ద ఎత్తున సంక్షేమ సభ్యులు కుమ్మరి సంఘం అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో టికెట్ రేట్లు పెంచమని అడిగే ఉద్దేశం లేదు : నాగవంశీ

హైదరాబాద్, జనవరి 7:నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్. ఈ సినిమాకు వాల్తేరు వీరయ్యతో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. జనవరి 12న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఇందులో నిర్మాత నాగవంశీతో పాటు దర్శకుడు బాబీ, హీరోయిన్‌లు ప్రగ్యా జైశ్వాల్, శ్రద్ధా శ్రీనాథ్ పాల్గొన్నారు.

అయితే తెలంగాణలో ఈ సినిమా టికెట్ల రేట్లకి సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. ఏపీ ప్రభుత్వం మాకు సినిమాకు టికెట్ రేట్లు పెంచిందని.. అయితే తెలంగాణలో మాత్రం టికెట్ రేట్లు పెంచమని అడిగే ఉద్దేశం తమకు లేదని తేల్చి చెప్పారు. మరోవైపు ఈ సినిమా ప్రీ రిలీజ్ వేడుకను రాయలసీమలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు తెలిపారు.

ఇదిలావుంటే ఈ సినిమాకు ఏపీలో టికెట్లు రేట్ల పెంపుతో పాటు బెనిఫిట్ షోలకి ప్రభుత్వం అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుండగా.. ఉదయం నాలుగు గంటల నుంచి బెనిఫిట్ షోలకు అనుమతినిస్తూ.. ప్రీమియర్ షో టికెట్ ధరలను రూ.500(జీఎస్‌టీతో కలిపి)గా ఏపీ

ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే విడుదలైన మొదటిరోజు నుంచి జనవరి 25 వరకు రోజుకు ఐదు షోలకు అనుమతి ఇచ్చింది. ఈ షోలకు మల్టీప్లెక్సుల్లో టికెట్‌పై రూ.135, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.110 పెంపునకు అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

టిప్పర్‌ను ఢీ కొట్టిన స్కూల్ బస్సు.. పలువురు విద్యార్థులకు గాయాలు

హైదరాబాద్, జనవరి 7: అతివేగం, డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా స్కూల్ బస్సు ఎదురుగా వెళ్తున్న టిప్పర్‌ను ఢీ కొట్టిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఖానాపూర్ నుంచి శంకర్‌పల్లి వైపు వెళ్తున్న ఇండస్ స్కూల్ బస్సు డ్రైవర్ అతివేగంగా బస్సును నడుపుతూ ఎదురుగా వస్తున్న టిప్పర్ లారీని ఢీ కొట్టాడు. ఈ ప్రమాదంలో బస్సులో ఉన్న పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలయ్యాయి.

అయితే ప్రమాద ఘటన తర్వాత స్కూల్ బస్సులో ఉన్న విద్యార్థులను మరో బస్సులో తరలించి బస్సు డ్రైవర్ అక్కడ నుంచి పరారయ్యాడని స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

8న ప్రయాగ్ రాజ్‌కు శ్రీవారి కళ్యాణ రథం..

తిరుపతి, జనవరి 7:ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగ రాజ్(అలహాబాద్) వద్ద జనవరి 13 నుండి ఫిబ్రవరి 26వ తేది జరగనున్న మహా కుంభమేళాలో తిరుమలేశుడి నమూనా ఏర్పాటు చేయనున్నట్టు టీటీడీ తెలిపిన సంగతి తెలిసింది. తిరుమల అన్నమయ్య భవన్ లో టీటీడీ ఈవో. జే.శ్యామలరావు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రయాగ్‌రాజ్‌లోని సెక్టార్ 6, భజరంగ్ దాన్ రోడ్డులోని నాగవాసుకి ఆలయ సమీపంలో ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కేటాయించిన 2.89 ఎకరాల్లో శ్రీవారి నమూనా ఆలయ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉత్తరాది భక్తులు శ్రీవారి వైభవాన్ని సంతృప్తిగా తిలకించేలా తిరుమల తరహాలో స్వామివారి కైంకర్యాలు, ఉత్సవాలు నిర్వహిస్తామని వెల్లడించారు. ప్రతిరోజు తిరుమల తరహాలో నిత్యం సుప్రభాతం నుండి ఏకాంత సేవ వరకు అన్ని సేవలు నిర్వహిస్తామన్నారు.

జనవరి 18, 26, ఫిబ్రవరి 3, 12 తేదీలలో శ్రీవారి కల్యాణాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తునట్లు చెప్పారు. మహా కుంభమేళాలో శ్రీవారి నమూన ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాల ఏర్పాటుకు టీటీడీ నుండి అర్చక స్వాములు, వేద పండితులు, వివిధ విభాగాల సిబ్బందిని ప్రయాగ్ రాజ్ కు పంపుతున్నట్లు తెలిపారు. కాగా, తిరుమల నుండి ప్రయాగ్ రాజ్ కు 8వ తేది ఉదయం 7 గంటలకు శ్రీవారి కళ్యాణ రథం బయలుదేరుతుందని తెలియజేశారు.

వైకుంఠ ఏకాదశి.. భద్రతపై ప్రత్యేక చర్యలు !

వైకుంఠ ఏకాదశి (జనవరి 10న) 10 రోజుల పాటు వైకుంఠ ద్వారాలను తెరిచి ఉంచుతామని టీటీడీ ఈవో శ్యామరావు తెలిపారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా బందోబస్తుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటామని, టోకెన్ల జారీ కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహకారంతో భద్రత కల్పిస్తామన్నారు.

అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు లేకుండా తగిన ఏర్పాట్లు చేశామని, రంభకిచ్చా వద్ద వీఐపీల వాహనాలకు అనుమతిస్తామని తెలిపారు. దాదాపు 12 వేల వాహనాలకు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు వెల్లడించా రు. అన్నప్రసాద కేంద్రం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అందుబాటులో ఉ ంటుందన్నారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.

తెలంగాణ ప్రతిష్ఠను సీఎం రేవంత్ రెడ్డి దెబ్బతీస్తున్నారు-ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

హైదరాబాద్, జనవరి 7: ఏసీబీ రేవంత్ రెడ్డి జేబు సంస్థలా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ మండిపడ్డారు. తెలంగాణ ప్రతిష్ఠను సీఎం రేవంత్ రెడ్డి దెబ్బతీస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. నందినగర్‌లోని కేటీఆర్ నివాసం వద్ద సత్యవతి రాథోడ్ మీడియాతో మాట్లాడారు.

బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేటీఆర్ హైదరాబాద్ ముఖచిత్రాన్ని మార్చితే.. ఇప్పుడేమో సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్ అభివృద్ధిని ధ్వంసం చేస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా కేటీఆర్ తీర్చిదిద్దారు.

ఈ ఫార్ములా రేస్ నిర్వహణ కోసం ఎన్నో దేశాలు పోటీ పడ్డాయి. కేటీఆర్ ప్రతిభను చూసి ఫార్ములా ఈ కార్ రేస్‌కు నిర్వాహకులు హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ముందుకు వచ్చారు. రేవంత్ రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. ఇలాంటి ముఖ్యమంత్రి ఉండడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. రాజకీయంగా బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొలేకే తప్పుడు కేసులు బనాయిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రశ్నించినందుకే అక్రమ కేసులు పెడుతున్నారు. రేవంత్ కేబినెట్ మంత్రే అవినీతి జరగలేదని చెప్పాడు. అక్రమ కేసు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్లకు కూడా తెలుసు. కేటీఆర్ కడిగిన ముత్యంలాగా బయటకు వస్తారు అని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు.



Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.